గ్రీన్ సిగ్నల్..!



- కడప-బెంగళూరు రైల్వే లైనుకు మోక్షం
- రైలు మార్గం నిర్మాణానికి రూ.959 కోట్లు కేటాయింపు
- ఐదేళ్లూ పట్టించుకోని జగన్
- తండ్రి ఆశయానికి జగన్ తూట్లు
- జిల్లా వాసుల ఆకాంక్ష నెరవేర్చేందుకు చంద్రబాబు కృషి



పెండ్లిమర్రిలో పూర్తయిన రైల్వేస్టేషన్

(కడప-ఆంధ్రజ్యోతి): కడప నుంచి మెట్రోనగరాలైన హైదరాబాదు, చెన్నై, బాంబే, ఢిల్లీ ఇతర ముఖ్య నగరాలకు రైలు సౌకర్యం ఉంది. అయితే పక్కనున్న బెంగళూరుకు మాత్రం రైల్వే మార్గం లేదు. కేవలం 258 కి.మీల దూరం మాత్రమే ఉన్నప్పటికీ రైల్వే మార్గానికి నోచుకోలేదు. ఈ రైలు మార్గం యూపీఏ హయాంలో పురుడు పోసుకుంది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 2007లో ఈ రైలు మార్గానికి రూ.1,023 కోట్ల అంచనా వ్యయానికి కేంద్రం అనుమతినిచ్చింది. ఈ రైల్వేమార్గం నిర్మాణానికి సగం రాష్ట్ర ప్రభుత్వం భరించాలని చెప్పడంతో అప్పటి సీఎం వైఎస్సార్ ఓకే అని చెప్పారు. వివిధ కారణాలతో మూడేళ్లు ఆలస్యం కావడంతో అంచనా వ్యయం రూ.1,784.64 కోట్లకు చేరింది. 2010 సెప్టెంబరు 1న రూ.1,784.64 కోట్ల అంచనా వ్యయంతో కడప-బెంగళూరు రైల్వే నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ పనులు కూడా పెండ్లిమర్రి వరకు సాగాయి. జగన్ సీఎంగా ఉన్న ఐదేళ్లూ ఈ రైలుమార్గాన్ని పట్టించుకోలేదు. దీంతో పెండ్లిమర్రి వరకు ఏర్పాటు చేసిన రైలుమార్గంలో కంపచెట్లు పెరిగిపోయాయి.

మళ్లీ మోక్షం

కడప-బెంగళూరుకు రైల్వే మార్గం 258.3 కి.మీ. రూ.1,784.64 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ రైలు మార్గం మన రాష్ట్రంలో 200 కి.మీ ఉంది. మిగతాది కర్నాటక రాష్ట్రంలో ఉంది. కడప, అన్నమయ్య, కర్ణాటకలోని కోలార్ జిల్లాల మీదుగా బెంగళూరు రైల్వే మార్గాన్ని నిర్మించనున్నారు. నాలుగు దశల్లో ఈ రైలు మార్గం నిర్మాణం చేపట్టనున్నారు. మొదటి దశ కడప నుంచి పెండ్లిమర్రి 22 కి.మీ, రెండో దశ పెండ్లిమర్రి నుంచి అన్నమయ్య జిల్లాలోని వాయల్పాడు, మూడో దశ మదనపల్లె నుంచి కర్ణాటకలోని మదకట్ట వరకు, నాలుగో దశ మదకట్ట నుంచి బెంగళూరు వరకు నిర్మిస్తారు. వాయల్పాడు నుంచి మదనపల్లె వరకు ఇప్పటికే 23 కి.మీ మేర రైల్వే లైను ఉంది. ఇక కడప నుంచి పెండ్లిమర్రి వరకు తొలిదశ పనులు పూర్తయ్యాయి. ఈ మార్గంలో మొత్తం 18 రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఇడుపులపాయ, లక్కిరెడ్డిపల్లె, రాయచోటిలో రైల్వేస్టేషన్లు నిర్మించాల్సి ఉంది.

ఎంతో ఉపయోగం


కడప-బెంగళూరు రైల్వేమార్గం అందుబాటులోకి వస్తే పారిశ్రామికరంగం అభివృద్ధి జరగనుంది. సుమారు ఏడాదికి 20 మిలియన్ టన్నుల సరుకు రవాణా సాగుతుంది. ఇది కడప, అన్నమయ్య జిల్లాలకు అనుకూలంగా ఉంటుంది. ఈ ప్రాజెక్టుపై జగన్ అండ్ కో సీతకన్ను వేస్తే ఎన్‌డీఏ సర్కారు నిధులు కేటాయించింది. అలాగే కంభం - ప్రొద్దుటూరు రైల్వే నిర్మాణం చేపట్టాలంటూ చాలా కాలంగా డిమాండ్ వినిపిస్తోంది. ఇది కార్యరూపం దాల్చితే నేరుగా విజయవాడకు వెళ్లేందుకు కనెక్షన్ ఉంటుంది. దీనికి కూడా కేంద్ర ప్రభుత్వం రూ.147 కోట్లు కేటాయించింది.

ముద్దనూరు - బెంగళూరు సర్వేకోసం.

జగన్ హయాంలో కడప-బెంగళూరు రైల్వేమార్గం అటకెక్కించారు. అంతటితో ఆగకుండా ముద్దనూరు - పులివెందుల - ముదిగుబ్బ కొత్తలైనుకు ప్రతిపాదనలు పంపారు. ఈ 113 కి.మీ రైల్వే మార్గం నిర్మాణంపై సాధ్యాసాధ్యాల కోసం సర్వే చేపట్టేందుకు గాను బడ్జెట్‌లో రూ.2.75 కోట్లు కేటాయించారు. ఇక ఓబులవారిపల్లె - గుంతకల్లు ట్రిబుల్, ఫోర్ లైన్ సర్వే కోసం రూ.9.68 కోట్లు కేటాయించారు. నంద్యాల -ఎర్రగుంట్ల 126 కి.మీ రైలుమార్గం నిర్మాణం కోసం రూ.1,029.85 కోట్లు కేటాయించారు. మొత్తానికి కడప జిల్లాలో రైలు మార్గాలకు కేంద్రం ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కడప-బెంగళూరు రైలు మార్గం జిల్లా ప్రజల చిరకాల స్వప్నం. దాదాపు 18 సంవత్సరాల క్రితం ఈ మార్గం నిర్మాణానికి పురుడుపోసుకుంది. 15 సంవత్సరాల క్రితం పనులు మొదలయ్యాయి. నాలుగు దశలకు గాను తొలిదశ పనులు కడప నుంచి పెండ్లిమర్రి వరకు పూర్తయ్యాయి.. అంతే.. అనంతరం అధికారం చేపట్టిన జిల్లా వాసి వైఎస్ జగన్ కడప-బెంగళూరు రైల్వే మార్గానికి సమాధి కట్టారు. తండ్రి వైఎస్ ఆశయమైన రైల్వేమార్గాన్ని అటకెక్కించి జిల్లా వాసుల చిరకాల వాంఛపై నీళ్లు చల్లారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంతో ఈ మార్గానికి మళ్లీ మోక్షం వచ్చింది. రాష్ట్రంలో, కేంద్రంలో ఎన్‌డీఏ సర్కారు ఉండడంతో వైసీపీ హయాంలో రెడ్‌సిగ్నల్ పడిన రైలు మార్గానికి ఇప్పుడు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర బడ్జెట్‌లో కడప-బెంగళూరు రైలు మార్గానికి రూ.959.07 కోట్లు కేటాయించింది. దీంతో ఒక్కసారిగా ఈ నిర్మాణంపై మళ్లీ ఆశలు చిగురించాయి. ఈ మార్గం పూర్తయితే కడప, అన్నమయ్య జిల్లాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.



కడప - పెండ్లిమర్రి రైల్వేమార్గంలో ఐదేళ్లుగా నిర్వహణలేక కంపచెట్లు పెరిగిన దృశ్యం

శాకంబరిగా అమ్మవారు



బద్వేలు టౌన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా బద్వేలు పట్టణంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో ఉన్న కనకదుర్గాదేవి ఆలయంలో అమ్మవారు భక్తులకు శాకంబరిదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారికి వేకువజాము నుంచే ఆలయ అర్చకులు ప్రదీప్‌శర్మ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయకమిటీవారు తీర్థప్రసాదాలు అందజేశారు.

వైవీయూ కాన్వకేషన్‌కు రండి

- గరవ్నర్‌ను ఆహ్వానించిన ఇన్‌చార్జి వీసీ



గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి మొక్కను అందజేస్తున్న ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు

కడప ఎడ్యుకేషన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): యోగి వేమన విశ్వవిద్యాలయం 11, 12, 13, 14వ కాన్వకేషన్ నిర్వహణ కోసం అనుమతి ఇవ్వాలని.. అలాగే చాన్సలర్ హోదాలో ఈ కార్యక్రమానికి హాజరుకావాలని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను వైవీయూ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు కలసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి మొక్కను అందించి సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యోగివేమన విశ్వవిద్యాలయం గురించి గవర్నర్‌కు వివరించారు. గవర్నర్ స్పందిస్తూ ఆగస్టు చివరి వారంలో లేదా సెప్టెంబరు మొదటి వారంలో కాన్వకేషన్ నిర్వహించుకోవాలని, తాను తప్పక వస్తానని చెప్పారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ఇన్‌చార్జి వీసీతో పాటు వైవీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కేఎస్‌వీ కృష్ణారావు ఉన్నారు.

బాలిక హత్య కేసులో.. దర్యాప్తు వేగవంతం

జమ్మలమడుగు, జూలై 18 (ఆంధ్రజ్యోతి): పర్యాటక ప్రాంతమైన గండికోటలో బాలికను హత్య చేసిన నిందితులను పట్టుకునేందుకు జమ్మలమడుగు పోలీసుల బృందం దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ మేరకు గురువారం రాత్రి ఎస్పీ అశోక్‌కుమార్ పోలీసు సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి సూచనలు ఇచ్చారని సమాచారం. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం నుంచి పోలీసు సిబ్బంది, అధికారులు దర్యాప్తులో భాగంగా పలువురు అనుమానితులను జమ్మలమడుగులోని కొన్ని రహస్య ప్రదేశాల్లో విచారించారు. టెక్నికల్ ఎవిడెన్స్‌పై పరిశీలిస్తున్నారని అసలు నిందితులను త్వరలో పట్టుకునేందుకు గట్టి దర్యాప్తు కొనసాగుతోందని అంటున్నారు. బాలికను చంపింది ప్రియుడు గా భావిస్తున్న యువకుడు కాదని డీఐజీ చెప్పారు. తామెందుకు చంపుకుంటామని బాలిక కుటుంబసభ్యులు చెబుతున్నారు. అయితే బాలికను చంపిందెవరు అనేది ప్రశ్నార్థకంగా మారింది. బాలిక హత్య వెలుగులోకి వచ్చి నాలుగురోజులైనా నిందితులను పట్టుకోకపోవడం వెనుక పోలీసులపై రాజకీయ ఒత్తిడి ఏమైనా ఉందా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

సాంకేతిక కోణంలో..

అయితే పోలీసు అధికారులు ఇప్పటికే జమ్మలమడుగు ప్రాంతంలో సుమారు 20 మంది సిబ్బందిని, కంప్యూటర్లను ఏర్పాటు చేసి గండికోట ప్రాంతానికి 14వ తేదీ ఉదయం నుంచి ఎవరెవరు వచ్చారు, ఎవరెవరు వెళ్లిపోయారు అనే వివరాలను తెలుసుకునేందుకు సాంకేతిక కోణంలో విచారణ చేస్తున్నారు. అలాగే గండికోట గ్రామంలో, జమ్మలమడుగు పట్టణంలో మరికొన్ని గ్రామాలకు సంబంధించిన వ్యక్తులను వారి సెల్‌ఫోన్లకు వచ్చిన ఫోన్ల ఆధారంగా విచారిస్తున్నట్లు సమాచారం. అలాగే గండికోట, జమ్మలమడుగు వెళ్లే ఆటో డ్రైవర్లను విచారిస్తున్నారు. ఏది ఏమైనా నిందితులను పట్టుకునేందుకు జమ్మలమడుగు, ప్రొద్దుటూరు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు దర్యాప్తులో నిమగ్నమై ఉన్నారు.

విద్యార్థులే టార్గెట్‌గా.. గంజాయి విక్రయం

- 11 మంది యువకుల అరెస్ట్
- 4 కిలోల గంజాయి, ఆటో, 6 బైకులు స్వాధీనం



గంజాయి విక్రయించే వారి అరెస్టు చూపుతూ వివరాలు తెలుపుతున్న ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి

కడప క్రైం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను, ఉత్తరాది నుంచి జీవనోపాధికోసం కడపకు వచ్చిన వారిని టార్గెట్ చేసుకుని గంజాయి విక్రయిస్తున్న 11 మందిని అరెస్టు చేశామని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవి కుమార్, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ వినోద్‌కుమార్, సీఐలు విశ్వనాథరెడ్డి, క్రిష్ణ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి నిందితుల వివరాలు వెల్లడించారు. సీకేదిన్నె మండలంలో ద్విచక్ర వాహనాల్లో గంజాయి తీసుకెళుతున్నట్లు సమాచారం రావడంతో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ విశ్వనాథ రెడ్డి, ఎస్ఐ నరసింహ ఆధ్వర్యంలో ఆరుగురిని అరెస్టు చేశామన్నారు. అరెస్టు అయిన వారిలో సీకేదిన్నెకు చెందిన కవ్వాజి పవన్ కుమార్, మద్య వెంకటరమణ, ఖాజీపేట మండలం కొమ్మలూరుకు చెందిన రాజోలు చంద్రశేఖర్‌రెడ్డి, కడప అక్కాయపల్లెకు చెందిన షేక్ ఇంతియాజ్, క్రిష్ణాపురానికి చెందిన వెంకటసాయి, లింగారెడ్డిపల్లెకు చెందిన చప్పిడి దేవేంద్ర ఉన్నారన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు ప్రధాన నిందితులు పరారీలో ఉన్నారని వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే మరో కేసులో ముందస్తు సమాచారంతో కడప ఎక్సైజ్ సీఐ కృష్ణకుమార్, ఎస్సై మహేంద్ర ఆధ్వర్యంలో ఐదుగురిని అరెస్టు చేశారన్నారు. చింతకొమ్మదిన్నె మండలానికి చెందిన తొండూరు పెనుగొండ అలియాస్ బాబీ, రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన గొడుగు అజీజ్, అక్కాయపల్లెకు చెందిన దేరంగుల పవన్ కళ్యాణ్, ఓట్స్ నరసింహ, పుట్లంపల్లికి చెందిన పోడుతూరు గౌస్ మొహిద్దిన్‌లను అరెస్టు చేశారన్నారు. వీరందరి నుంచి 4 కిలోల గంజాయి, ఆటో, బైకులు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇరువురు ప్రధాన నిందితులు పరారీలో ఉన్నారని వారి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిందితులంతా ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి కిలో రూ.15వేలకు కొనుగోలు చేసి ఇక్కడ చిన్న చిన్న పొట్లాలుగా తయారు చేసి 100 గ్రాములు రూ.5వేల చొప్పున విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. అరెస్టు అయిన నిందుతులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

వైద్యశాఖలో ఉద్యోగాలకు
మెరిట్ జాబితా విడుదల

కడప కలెక్టరేట్, జూలై 18(ఆంధ్రజ్యోతి): జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్టు, ఎఫ్ఎన్ఓ, శానిటరీ అటెండర్, టీబీ హెల్త్ విజిటర్ ఉద్యోగాలకు సంబంధించి ప్రొవిజనల్ మెరిట్ జాబితాను ఆన్‌లైన్‌లో విడుదల చేశామని డీఎం హెచ్‌వో డాక్టర్ నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ జాబితాపై అభ్యంతరాలుంటే 21వ తేదీ సాయంత్రం 5గంటలలోగా కార్యాలయం సమయాల్లో నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. గడువు తరువాత వచ్చే అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోమని తెలిపారు. అలాగే వైద్యశాఖలో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు శనివారం ఉదయం 10-30 గంటలకు ఒరిజనల్ సర్టిఫికెట్లతో డీఎం హెచ్ఓ కార్యాలయంలో హాజరు కావాలని సూచించారు.

రెండు టిప్పర్లు సీజ్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కడప క్రైం, జూలై 18(ఆంధ్రజ్యోతి): కడప నగర పరిధిలోని పాత కడప చెరువులో అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లను చిన్నచౌక్ పోలీసులు సీజ్ చేశారు. ఆంధ్రజ్యోతిలో శుక్రవారం 'అక్ర మంగా మట్టి తరలింపు' అనే కథనం ప్రచురితమైం ది. దీనిపై అధికారులు స్పందించి నిఘా ఉంచారు. రాత్రి మట్టి తోలుతున్న రెండు టిప్పర్లను పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. మట్టి తరలించేందుకు అనుమతి ఉందా లేదా అనే అంశంపై పరిశీలిస్తున్నారు.

పప్పు ఇలా.. తినేదెలా..?

- అంగన్వాడీలకు నాసిరకం కందిపప్పు




పురుగుపట్టి, పాడి అయిన కందిపప్పు

బద్వేలుటౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు మంచి పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు చేపడుతోంది. అయితే.. పురుగులు, బూజుపట్టి నాసిరకంగా ఉన్న కందిపప్పును కాంట్రాక్టర్ సరఫరా చేయడంతో దీనిని వండి పిల్లలకు ఎలా పెట్టేదని అంగన్వాడీలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి కందిపప్పుతో చేసిన వంటలు తిని అనారోగ్యానికి గురైతే ఏంటి పరిస్థితి అంటూ శుక్రవారం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా వ్యాప్తంగా ఐసీడీఎస్ ప్రాజెక్టులు 13 ఉండగా, అంగన్వాడీ కేంద్రాలు 2,389 ఉన్నాయి. వీటిలో చిన్నారులు 1,02,234 మంది ఉన్నారు. అలాగే 13,256 మంది గర్భిణీలు, 13,719 మంది బాలింతలు ఉన్నారు. వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందజేసేందుకు బాలసంజీవని పథకాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా 10 రకాల నిత్యావసర సరుకులను అందజేస్తున్నారు. ఆ సరుకుల్లోనే కందిపప్పు కూడా ఉంది. బద్వేలు మార్కెట్‌యార్డులోని స్టాక్ పాయింట్‌కు ఏప్రిల్ నెలలో కందిపప్పు రావడంతో అవి రేషన్ షాపుల ద్వారా ఆయా అంగన్వాడీ సెంటర్లకు సరఫరా చేశారు. ఇలా సరఫరా చేసిన కందిపప్పు పురుగుపట్టి నాసిరకంగా ఉండటం విమర్శలకు తావిస్తోంది. చాలా చోట్ల ఇదే పరిస్థితి ఉందని సమాచారం. దీనిపై సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ శివకుమార్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా.. ప్యాక్ చేసిన 6 నెలల వరకు కందిపప్పు వాడుకోవచ్చని, అయితే ఈసారి వచ్చిన స్టాక్ బాగాలేదని అన్నారు. ఈ మేరకు పై అధికారులకు తెలియజేశామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయా అంగన్వాడీ సెంటర్లకు పంపించిన కందిపప్పు ప్యాకెట్లను వెనక్కు తీసుకుని నాణ్యమైన కందిపప్పును సరఫరా చేయాలని అధికారులకు సూచించామన్నారు.

రెవెన్యూకు ఊరట

- తప్పనున్న ప్రోటోకాల్ డ్యూటీలు
- ముఖ్యమంత్రి ప్రకటనతో రెవెన్యూలో హర్షం
- ప్రోటోకాల్ డ్యూటీలకు ఇప్పటి వరకు.. రూ.2.50 కోట్ల బిల్లులు పెండింగ్?



కడప కలెక్టరేట్, జూలై 18(ఆంధ్రజ్యోతి): అన్ని శాఖల్లోకి కీలకమైన రెవెన్యూ శాఖ ఉద్యోగులు చంద్రబాబు ప్రకటనతో పెద్దభారం తప్పిందని ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రోటోకాల్ డ్యూటీల పేరుతో హెడ్ క్వార్టర్స్ రెవెన్యూ యంత్రాంగంలో మూడొంతుల మంది మంత్రులు, ఐఏఎస్‌ల పర్యటన సేవల్లో తరిస్తుంటారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన యంత్రాంగం ప్రోటోకాల్ డ్యూటీలంటూ వీవీఐపీలకు సకల సౌకర్యాలు చక్కబెట్టే పనిలో ఉంటారు. దీనికయ్యే ఖర్చు మొత్తం రెవెన్యూ వారు భరించాల్సిందే. ఈ క్రమంలో రెవెన్యూలో ప్రతి పనికి ప్రజల నుంచి డబ్బు వసూళ్లు చేస్తుంటారనే అపవాదు ఉంది. ఇలాంటి పరిస్థితులను గమనించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెవెన్యూ సిబ్బందికి ప్రోటోకాల్ డ్యూటీల నుంచి మినహాయింపు చేస్తున్నట్లు ప్రకటన చేశారు. దీంతో రెవెన్యూ యంత్రాంగంలో హర్షం వ్యక్తం అవుతోంది.

మూడొంతుల భారం రెవెన్యూదే..

కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్‌ల పర్యటనలంటే .. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేలు, జమ్మలమడుగు తదితర హెడ్‌క్వార్టర్స్‌లో ఉండే తహశీల్దార్లకు, సిబ్బందికి హడల్. ఒక్కరోజు మంత్రి పర్యటకు ఎంత లేదన్నా రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు ఖర్చు పెట్టాల్సిందే. ఈ డబ్బు ప్రభుత్వం ఎప్పుడు మంజూరు చేస్తుందో తెలీదు. ఇలా మున్సిపాలిటీల్లో, డివిజన్ హెడ్ క్వార్టర్స్‌లో ఏడాదికి 10-20 పర్యాయాలు పర్యటనలు ఉంటాయి. జిల్లా కేంద్రంలో మంత్రులు, వీవీఐపీల పర్యటనలు లెక్కకు మించడంతో ఇక్కడ రెవెన్యూ వారే మూడొంతుల భాగం ఖర్చు భరిస్తున్నారు.

పెండింగ్ బిల్లులు రూ.2.50 కోట్ల పైమాటే

ప్రోటోకాల్ డ్యూటీలన్నీ రెవెన్యూ శాఖ చూడాల్సిందే. జగన్ సర్కారులో ట్రాన్స్‌పోర్ట్ డీజల్ ఖర్చులకు రూ.కోటి వరకు పెండింగ్ బిల్లులు ఉన్నాయి. అధికార యంత్రాంగం పెండింగ్ బిల్లులు చెల్లిస్తారనే ఆశతో ఎదురుచూస్తోంది. ఇకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు మైదుకూరు పర్యటనకు సంబంధించి రూ.38 లక్షల బిల్లులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు సంబంధించిన బిల్లులు రూ.20 లక్షల వరకు పెండింగ్ ఉన్నాయని తెలుస్తోంది. జిల్లా కేంద్రంలో రెండు నెలల క్రితం మహానాడు అట్టహాసంగా జరిగింది. ఆ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులు, సెక్యూరిటీ సిబ్బందికి లాడ్జింగ్, బోడ్డింగ్ ఖర్చులు, ఇతర వెహికల్స్ ఏర్పాటు విషయంలో ఆయా శాఖల యంత్రాంగం రూ.కోటి రూపాయల వరకు ఖర్చు చేశారు. ఈ మొత్తం కూడా పెండింగ్ బిల్లుల జాబితాలో చేర్చినట్లు తెలుస్తోంది.

ఆయాశాఖల వారిదే బాధ్యత

మంత్రులు, ఐఏఎస్‌లు, వీవీఐపీలు జిల్లా పర్యటనకు వస్తే ఇక మీదట ప్రోటోకాల్ మొదలు, పర్యటన మొత్తం పూర్తయ్యేంత వరకు వారికయ్యే ఖర్చుల బాధ్యత సంబంధిత శాఖలదే అనే విషయం సీఎం ప్రకటనతో రూఢీ కావడంతో.. హెడ్ క్వార్టర్స్ రెవెన్యూ యంత్రాంగంలో హర్షం వ్యక్తమవుతోంది. ప్రోటోకాల్ డ్యూటీలు తప్పితే రెవెన్యూలో అవినీతి కూడా తగ్గుతుందని అంటున్నారు.

బిల్లులన్నీ పెండింగ్‌లో ఉన్నాయి..

మంత్రులు, ఐఏఎస్‌లు, ఇతర వీవీఐపీల జిల్లా పర్యటనకు సంబంధించి ఖర్చుపెట్టిన ప్రోటోకాల్ బిల్లులు విడుదల కాలేదు. గత వైసీపీ సర్కారులో రూ.కోటికి పైగా, కూటమి సర్కారులో మరో రూ.కోటికి పైగా చెల్లింపులు జరగాల్సి ఉంది. వీటితో పాటు మరికొన్ని బిల్లులకు ప్రభుత్వానికి నివేదికలు పంపించాము. రెవెన్యూ వారికి ప్రోటోకాల్ డ్యూటీలు తప్పిస్తూ త్వరలో జీవో వచ్చే అవకాశం ఉంది. దీంతో ఆర్డీవోలకు, తహశీల్దార్లకు ప్రోటోకాల్ డ్యూటీలతో పాటు ఆర్థిక ఇబ్బందులు కూడా తగ్గుతాయి.

- విశ్వేశ్వరనాయుడు, జిల్లా రెవెన్యూ అధికారి



తూర్పుపల్లె వద్ద తోటల్లో చెట్లకే మాగిపోతున్న తోతాపురి మామిడికాయలు



చెట్లకింద మాగి రాలిపోయిన పండ్లు

తోటల్లోనే.. తోతాపురి

- ఆగస్టు దాకా ఆగండి : ప్రభుత్వం
- ఆగితే ఆగమైపోతాం : రైతులు
- చెట్ల పైనే మాగి, రాలిపోతున్న మామిడికాయలు
- సందిగ్ధంలో మొహం చాటేస్తున్న కమీషన్ ఏజెంట్లు

కొనేవారు లేకపోవడంతో తోతాపురి మామిడి కాయలు తోటల్లోనే మాగిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఏదో ఒక ధర చెల్లించి కాయలు తీసుకోవాలని రైతులు వ్యాపారులను, కమీషన్ ఏజెంట్లను కోరుతుండగా, అయితే రైతు వద్ద ఏ ధరకు కొనాలి, తాము ఏ . ధరకు అమ్ముకోవాలి, కనీసం కోత కూలీల ఖర్చుకు సరిపోయేంత మొత్త మైనా ఇవ్వక పోతే ఎలాగన్న ఆలోచనతో క మీషన్ ఏజెంట్లు కూడా కాయల కొనుగోలు కు వెనుకంజ వేస్తున్నారు. ఏమిచ్చినా పర్వాలేదని రైతులు బతిమలాడుకుంటున్నా మొహమాటంతో వ్యాపారులు మొహం చాటేస్తున్నారు. ఒక్కోసారి ఏం ఇవ్వాలో మీరే చెప్పండనిరైతులను కోరుతున్నారు. కోతలు, రవాణా చార్జీలు ఇతర ఖర్చులను బేరీజు వేసుకుని ఏం అడగాలో అర్థం కాక రైతులు, ఏమివ్వాలో తెలియక ఏజెంట్లు ఎవరిదారిన వారు మౌనంగా వెళ్లి పోతున్నారు.

పెనగలూరు, జూలై 18 (ఆంధ్రజ్యోతి): తోతాపురి రకం మామిడి కాయలకు ప్రభుత్వం 8 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించినా, కాయ కోతల్లో మార్పు రాలేదు. రైతులు తొందరపడి కాయలు కోయవద్దని, ఆగస్టు నెలాఖరుదాకా ఉంచుకోవాలని ప్రభుత్వం చెబుతున్నా ఇప్పటికే సగం కాయలు పండుమాగి రాలిపోవడంతో, ఇంకా 45 రోజులు కాయలు చెట్లమీద ఉంటాయా అని రైతులు నిట్టూరుస్తున్నారు. ఇంకో వారం రోజులుంటే ఏ కాయలైనా పూర్తిగా మాగి రాలిపోయే పరిస్థితులు మెండుగా కనిపిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఆగస్టు చివరిదాకా ఏ రైతు మాత్రం ఆగి ఏం చేయగలడని అంటున్నారు. ప్రభుత్వం ఫ్యాక్టరీ యజమానులతో మాట్లాడి కాయలు తీసుకునే విధంగా ఒప్పిస్తే చాలు అని రైతులు కోరుతున్నారు. ఈ ఏడు ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల మండలంలో 20 శాతం కంటే ఎక్కువగా కాపు లేదు. ఆ కాస్త కాపులోనే ఇప్పటికే సగం మాగిపోయి రాలిపోగా, మిగిలిన కాయలైనా గిట్టుబాటు ధరకు అమ్ముకుంటే కనీసం చెట్ల కింద కుళ్లిపోయిన కాయలైనా లేకుండా పోతాయని అంటున్నారు. ఈ ఏడు కనిపించిన పరిస్థితులను బట్టి చూస్తే వచ్చే ఏడు రైతులు తోటల్లో సస్యరక్షణ చర్యలు కూడా చేపట్టే పరిస్థితులు కనిపించడంలేదు. మామిడి తోటలను సాగు చేసి దివాళా తీసే పరిస్థితులు పగవాడికైనా రాకూడదని రైతులు భావిస్తున్నారు.

ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించింది



బాగా నష్టపోయిన మామిడి రైతుల దుస్థితిని ప్రభుత్వం పరిశీలించింది. వారిని ఆదుకునేందుకు గత నెలలో కిలోకు రూ.4 సబ్సిడీ ఇచ్చి, కాయలు కొనుగోలుకు వంద కోట్లు మంజూరు చేసింది. ఈ నెలలో మరలా కిలోకు 8 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకునేందుకు ముందుకు వచ్చింది. గతంలో ఇంతకంటే ఏ ప్రభుత్వం మామిడి రైతులకు సబ్సిడీ ఇచ్చి గిట్టుబాటు ధర కల్పించ లేదు. కూటమి ప్రభుత్వం రైతుల కోసం మద్దతు ధర ప్రకటించింది.

-పెరుగు కృష్ణయ్యనాయుడు, రైతు సంఘం నేత

పల్ప్ ఎగుమతులు పడిపోయాయి



పల్ప్ ఎగుమతులు నిలిచిపోవడంతో మామిడికాయల కొనుగోలుకు ఫ్యాక్టరీ యజమానులు మొగ్గు చూపడంలేదు. కమీషన్ ఏజెంట్ల ఒత్తిడి తట్టుకోలేక రైతుల నుంచి సేకరించే కాయలను ఫ్యాక్టరీకి తెమ్మంటున్నారు. కాయలు కొనుగోలు చేసినందున వచ్చే కాస్తో కూస్తో డబ్బులైనా ఎప్పుడు ఇస్తారో తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వం చొరవ చూసుకుని పల్ప్ ఎగుమతులకు చర్యలు తీసుకుంటే రైతులను ఆదుకోవచ్చు.

- పుచ్చకాయల లక్ష్మీనరసయ్య, కమీషన్ వ్యాపారి

పారిశుధ్యంపై శ్రద్ధ చూపండి : ఆర్డీవో



పారిశుధ్య కార్మికుడితో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసులు

గుర్రంకొండ, జూలై 18 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని రాయచోటి ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. మండలంలోని రామాపురం డంపింగ్ యార్డును శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ డంపింగ్ యార్డు నిర్మాణ విషయమై వివాదం కోర్టులో ఉంది. ఇందుకు సంబం. దించిన వివరాలను నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పారిశుధ్యం నిర్వహణను తనిఖీ చేశారు. పారిశుధ్య కార్మికుడితో మాట్లాడి వేతనాలు అందుతున్నాయా, నెలకు ఎంత వేతం వస్తుందన్న వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ సదాశివప్పనాయుడు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య లావాదేవీలపై ఆడిట్



మహిళా సమాఖ్య లావాదేవీలను తనిఖీ చేస్తున్న ఆడిటర్లు, అధికారులు

మదనపల్లె టౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండల మహిళా సమాఖ్యలో ఏడాది పాటు నిర్వహించిన రూ.140 కోట్ల లావాదేవీలపై ఆడిట్ అధికారులు పరిశీలన ప్రారంభించారు. శుక్రవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో ఆడిటర్ ఎం.రాజ శేఖర్ ఆధ్వర్యంలో నలుగురు సభ్యులు ఆడిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా కోఆర్డినేటర్ సాంబశివ మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి నెలాఖరు వరకు మదనపల్లె మండ లంలోని 76 గ్రామ సమాఖ్యల రుణాలు, బ్యాంకు లింకేజీలు, స్త్రీ నిధి రుణాలకు సంబంధించి చెల్లింపులు, రికవరీలు, ఖర్చులపై ఆడిట్ జరుగుతోందన్నారు. కొత్త రుణాలపై ఎస్ హెచ్‌జీ సభ్యుల తీర్మానాలు పరిశీలిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ బృందం సభ్యులు విజయ్‌కాంత్, గిరికుమార్‌రెడ్డి, డీఎంజీ గంగాధర్, సీసీలు, సంఘమిత్ర తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

మదనపల్లె అర్బన్; జూలై 18 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మదనపల్లె పట్టణం, కనకదాస్‌నగర్‌కు చెందిన మల్లయ్య కుమారుడు వెంకటరమణ నాయుడు (50) స్థానిక నీరుగట్టువారిపల్లెలోని టమోటా మార్కెట్‌లో దినసరి కూలీగా పని చేస్తుంటాడు. గురువారం రాత్రి పని ముగించుకుని నడుచుకొంటూ ఇంటికి వెళుతుండగా చౌడేశ్వరీ కళ్యాణమండపం వెనుకవైపు జాతీయ రహదారిలో గుర్తుతెలియని వాహనం ఢీనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన స్థానికులు వెంటనే తమ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వారు టూటౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకుని మృతలదేహాన్ని పరిశీలించి, అనంతరం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. టూటౌన్ సీఐ రామచంద్ర కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య కళావతి, కుమార్తె ప్రసన్నలక్ష్మి, సాయి కుమార్, మణికంఠ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు..

సుండుపల్లె, జూలై 18 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ తీగలు తగిలి జగన్నాథం చందు (20) అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం సమీపంలో నూతన గృహానికి స్లాబ్ వేసేందుకు వచ్చిన రాయచోటి రాయుడుకాలనీకి చెందిన జగన్నాథం చందు విద్యుదాఘాతంతో మిద్దె మీద నుంచి పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు..

మదనపల్లె అర్బన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బి.కొత్తకోట మండలం, ఎగువ శీతోలపల్లెకు చెందిన సిద్దారెడ్డి కుమారుడు ఎం. వెంకటరమణారెడ్డి (52)ని గత నెల 26న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న వృద్ధుడు శుక్రవారం మృతిచెందాడు. ఈ మేరకు మొలకలచెరువు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎర్రచందనం స్మగ్లర్ అరెస్ట్

వీరబల్లి, జూలై18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వీరబల్లి అటవీ ప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లర్‌ను అరెస్టు చేయడంతో పాటు మూడు దుంగలు, ఒక మోటారు సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలియజేశారు. టాస్క్ ఫోర్స్ ఆర్ఎస్ఐ నరేశ్ టీం స్థానిక ఎస్పీవో అనిల్‌కుమార్‌తో కలిసి శుక్రవారం వీరబల్లి ఫారెస్ట్ బీట్ పరిధిలో కూంబింగ్ చేస్తుండగా అయ్యాలవారిపల్లె వద్ద ఒక వ్యక్తి మోటార్ సైకిల్ మీద నిలుచుని కనిపించాడు. దీంతో వారు అక్కడికి వెళ్లగా అతను మోటారు సైకిల్ వదిలి పారిపోయేందుకు ప్రయత్నించాడు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు అతనిని వెంబడించి అదుపులోకి తీసుకుని విచారణ చేయగా తిరుపతి జిల్లాకు చెందిన వ్యక్తిగా తేలింది. దీంతో అతన్ని తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ సీఐ సురేశ్‌కుమార్ తెలిపారు.

కారును ఢీకొన్న బస్సు : ఐదుగురికి గాయాలు



కారును ఢీ కొట్టిన ప్రైవేట్ బస్సు

మదనపల్లె అర్బన్, జూలై 18(ఆంధ్ర జ్యోతి): కారును ప్రైవేటు బస్సు ఢీకొనడంతో ఐదుగురికి గాయాలయ్యాయని ఆస్పత్రి అవుట్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పీలేరు పట్టణానికి చెందిన తరుణ్(24), ఆస్రీఫ్(23), నిఖిల్(22), బాలాజీ (25), ప్రేమ కుమార్ (24) గురువారం రాత్రి పీలేరు నుంచి కారులో మదనపల్లెకు వస్తుండగా పోతబోలు నుంచి మదనపల్లెకు వస్తున్న ప్రైవేట్ బస్సు తట్టివారిపల్లె వద్ద ఢీకొంది. ఈ ప్రమాదంలో గాయపడిన వారందరికీ వెంటనే మదనపల్లె జిల్లా ఆస్పత్రికి, పీలేరు ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా సీఐ కళా వెంకటరమణ తెలిపారు.

విశ్రాంత ఉద్యోగి వాహనంపై దాడి



స్థానిక పోలీసుస్టేషన్‌లో ఉన్న విశ్రాంత ఏఈ వాహనం

సిద్దవటం, జూలై 18 (ఆంధ్రజ్యోతి): పాత కక్షలను మనసులో ఉంచుకుని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ తన వాహనంపై రాయితో దాడి చేశాడంటూ పంచాయతీరాజ్ విశ్రాతం ఏఈ సుబ్రమణ్యం శుక్రవారం పోలీసు లకు ఫిర్యాదు చేశాడు. ఒం టిమిట్టలో పంచాయతీరాజ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్నప్పుడు గంగపేరూరు సచివాలయంలో నిందితుడు దీపు విధులు నిర్వహించేవాడని, మెజర్‌మెంట్ బిల్లులకు సంబంధించిన రికార్డుల విషయంలో తనపై కక్ష గట్టి తన వాహనంపై దాడి చేశాడని తెలిపాడు. ఈ ఫిర్యాదు పై విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపారు

మెరుగైన వైద్యసేవలు అందించాలి

- మందులు అందుబాటులో ఉంచుకోవాలి
- గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి
- సబ్ కలెక్టరు మేఘస్వరూప్



తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి, సిబ్బందితో మాట్లాడుతున్న సబ్ కలెక్టరు మేఘస్వరూప్

తంబళ్లపల్లె, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు సకాలంలో మెరుగైన వైద్య సేవలందించాలని మదనపల్లె సబ్ కలెక్టరు మేఘస్వరూప్ ఆదేశించారు. శుక్రవారం ఆయన తంబళ్లపల్లె మండలంలో ముమ్మరంగా పర్యటించారు. ప్రభుత్వాసుపత్రిలోని ల్యాబ్, బాలింతల వార్డు, ఆపరేషన్ థియేటర్, ఎక్స్‌రే, ఓపీని పరిశీలించారు. ఆసుపత్రి నిర్వహణ, పరిశుభ్రత, పారిశుధ్యం, ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, మందుల స్టాకు, వైద్యులు, సిబ్బంది కొరత, ఓపీ, సమస్యలు తదితర వివరాలను వైద్యాధికారి తేజశ్వినిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది ఆసుపత్రిలో అందుబాటులో ఉండడంతోపాటు, రోగులతో స్నేహభావంతో మెలుగుతూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఎర్రసానిపల్లె, గోపిదిన్నె సంపద సృష్టి కేంద్రాలను తనిఖీ చేశారు. గోపిదిన్నెలో చెత్త సేకరించడం లేదంటూ ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదు వెళ్లిందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సేకరించిన చెత్తను బృందావనాలకు తరలిస్తున్నారా.? లేదా.? బృందావనంలో తడి, పొడి చెత్తను వేరు చేసి ఎరువులు తయారు చేస్తున్నారా.? లేదా వంటి విషయాలను పరిశీలించారు. ప్రతి బృందావనంలో చెత్త నుంచి ఎరువులను తయారు చేసి స్థానిక రైతులకు విక్రయించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఎరువులను విక్రయించడం ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీల అభివృద్ధికి వినియోగించాలని సూచించారు. తడి, పొడి చెత్త సేకరణ సక్రమంగా జరిగే విధంగా గ్రామ కార్యదర్శులు చర్యలు తీసుకునేలా చూడాలని ఎంపీడీవోను ఆదేశించారు.. ఆయన వెంట నియోజకవర్గ ప్రత్యేకాధికారి అమర్‌నాథరెడ్డి, తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో థామస్‌రాజ, ఎంఈవో త్యాగరాజు, వైద్యాధికారి తేజశ్విని, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీ



ఎరువుల దుకాణాల్లో తనిఖీ చేస్తున్న వ్యవసాయశాఖ, విజిలెన్స్ అధికారులు

మదనపల్లెటౌన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠినచర్యలు తీసుకుంటామని కల్యాణదుర్గం ఏడీఏ ఎల్లప్ప హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాలను విజిలెన్స్ సీఐ చంద్రశేఖర్, వ్యవసాయశాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉంచుకోవాలని, ఎమ్మార్పీ ధరలకే యూరియా విక్రయించాలన్నారు. భూమి పత్రాల ప్రకారం, ఆధార్ కార్డులున్న రైతులకే ఎరువులు విక్రయించాలన్నారు. క్రిమి సంహారిణిలు, విత్తనాల విక్రయాల్లో తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. అనంతరం పట్టణంలోని ఐమాక్స్ ఫర్టిలైజర్స్, రైతుమిత్ర, ప్రసాద్ ఆగ్రో, కిసాన్ అగ్రిమాల్ దుకాణాలను తనిఖీ చేశారు. కిసాన్ అగ్రిమార్ట్‌లో రూ1.14లక్షల విలువైన అనుమ తులు లేని క్రిమిసంహారిణిని సీజ్ చేశారు. కార్యక్రమంలో మదనపల్లె ఏఓ నవీన్ కుమార్‌రెడ్డి, జేడీఏ కార్యాలయం ఏఓ టి.పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ షెడ్ పనులు సద్వినియోగం చేసుకోండి

పెద్దతిప్పసముద్రం జూలై 18 (ఆంధ్రజ్యోతి): వాటర్‌షెడ్ పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రంగసముద్రం వాటర్ షెడ్ ఛైర్మన్ సుబ్రమణ్యం రైతులకు సూచించారు. సంపతికోట ప్రాజెక్టు రంగసముద్రం మైక్రో వాటర్‌షెడ్‌లో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఆరు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు కింద వాటర్ షెడ్ పనులు చేసు_న్నామన్నారు. రంగసముద్రం గ్రామంలో పనులకు ˊసుమారు రూ 2 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, రైతులకు ఉపయోగపడే పనులైన నీటి నిల్వ పనులు, చిన్న ఊటకుం టలు, పెద్ద ఊట కుంటలు, చెక్ డ్యాంలు, డకౌట్ ఫారంపాండ్‌లు, ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలు పెంపొందుతాయన్నారు. గ్రామాల్లో రైతులందరూ సమన్వయంతో పనులు చేపడితే ఉప యోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నిర్దేశిం న సబ్సిడీ ధరలకు రైతులకు వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ అధికారి వెంకటరమణ, ఐసీటీ అధికారి మేఘనాథ్, రైతులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిసిటీ బోర్డులపై రెవెన్యూ అధికారుల సర్వే



బెంగళూరు రోడ్డులోని డెయిరీ వద్ద సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

మదనపల్లె, అర్బన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాల్లో వెంచర్లకు సంబంధించిన పబ్లిసిటీ బోర్డులను శుక్రవారం రెవెన్యూ , ఆర్అండ్‌బీ అధికారుల సమక్షంలో మదనపల్లె మండల సర్వేయర్ సుబ్రమణ్యం, ఆర్ఐ బాలసుబ్రమణ్యం తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న రికార్డుల మేరకు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బెంగళూరు రోడ్డులో పబ్లిసిటీటీ బోర్డుల కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు. వెంటనే పబ్లిసిటీ బోర్డులను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు. ఈ సర్వేలో ఆర్ఐ బాల, వీర్వోలు సంధ్యారాణి, మండల సర్వేయర్ సుబ్రమణ్యం, సచివాలయ సర్వేయర్ సురేష్, ఆర్అండ్‌బీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

యాదవుల పాదయాత్రకు బీసీ హక్కుల పోరాట సమితి మద్దతు



మాట్లాడుతున్న బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోడెం రాజశేఖర్

మదనపల్లె అర్బన్, జూలై 18(ఆంధ్ర జ్యోతి): యాదవులు శాంతియుత పాదయాత్రకు బీసీ హక్కుల పోరాట సమితి మద్దతు ఇస్తున్నట్లు ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోడెం రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1960లో ఇండియా, చైనా మధ్య జరిగిన యుద్ధంలో భారతదేశానికి చెందిన అమరు లైన యాదవుల పేరును మిలటరీ బెటాలియన్‌కు పెట్టాలని డిమాండ్ చేస్తూ కాశీ నుంచి కన్యాకుమారి మీదుగా ఢిల్లీకి శాంతియుత పాదయాత్ర చేస్తున్న యాదవులకు తమ మద్దతు ప్రకటించినట్లు రాజశేఖర్ చెప్పారు. అ సమయంలో అక్కడ స్మారచిహ్నం ఏర్పాటు చేశారని, అనంతరం యాదవఅల పేరును మిటలరీ బెటాలియన్ కు పెడతామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. తరువాత ఆ పేరు పెట్టలేదని, దీంతో ఆ సామాజిక వర్గానికి చెందిన కొందరు నాయకులు మిలటరీ బెటాలియన్‌కు యాద వుల పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21న సోమవారం మదనపల్లె పట్టణంలోని అమ్మచెరువు మిట్ట వద్ద ఈ పాదయాత్ర బృందానికి స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమలో బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు, బీసీలుపాల్గొనాలని పిలుపునిచ్చారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రాజంపేట, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ చంద్రశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం రాజంపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు నల్లబ్యాడ్జిలు కళ్లకు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన కోర్కెల కోసం సమ్మె చేస్తున్నారన్నారు. 17 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు అయినా లేకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్ నాయకులు పీపీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు



రోడ్డుప్రమాదంలో గాయపడిన యువకుడు

బి.కొత్తకోట, జూలై 18 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి తీవ్ర గాయాల పాలైన సంఘటన శుక్రవారం వేకువ ఝామున బి.కొత్తకోట మండల సరిహద్దు గౌనిపల్లె మార్గంలో జరిగింది. బి.కొత్తకోటకు చెందిన హేమంత్‌కుమార్(32) ద్విచక్ర వాహనంలో గౌనిపల్లి వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కుటుంబీ కులు క్షతగాత్రుడిని మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నాడు.

ఘర్షణలో ఒకరికి తీవ్రగాయాలు

నిమ్మనపల్లి, జూలై 18(ఆంధ్రజ్యోతి): డబ్బు విషయంలో జరిగిన ఒకరికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రెడ్డివారిపల్లి పంచాయతీ బాలేవాండ్లపల్లికు చెందిన హరిబాబు అదే గ్రామానికి చెందిన ఈశ్వర వద్ద రూ.4వేలు అప్పుగా తీసుకున్నాడు. రుణం చెల్లించేందుకు హరిబాబు నిరాకరించడంతో ఈశ్వర కట్టెతో దాడి చేశాడు. దీంతో గాయపడిన వ్యక్తిని స్థానికులు మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఈశ్వర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'వాల్టా'కు తూట్లు..

- పట్టపగలే అక్రమంగా తరలిపోతున్న కలప
- అంతరించిపోతున్న వృక్షసంపద
- పర్యావరణానికి ముంచుకొస్తున్న ముప్పు
- దృష్టి సారించని అటవీ శాఖ అధికారులు



పట్టపగలే యథేచ్ఛగా ట్రాక్టర్లలో తరలిపోతున్న వృక్షసంపద

పెద్దతిప్పసముద్రం జూలై 18 (ఆంధ్రజ్యోతి): వృక్ష సంపద నానాటికి అంతరించి పోతుండ డంతో వాతావరణంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయని, పర్యావరణ నిపుణులు వాపోతుం డగా, విరివిగా మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రభు త్వాలు ఘోషిస్తున్నాయి. అయినా, వృక్షాల నరికివేత మాత్రం ఆగడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా వృక్షాలను నరికేసి వాటిని పట్టపగలే సరిహద్దు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుం టున్నా పట్టించు కునే నాథులు కరువయ్యారు.

పెద్దతిప్పసముద్రం మండలంలోని మడుమూ రు, రాపూరివాండ్లపల్లె, కాట్నగల్లు, పట్టెం వాండ్లపల్లె, పులికల్లు, టి.సదుం, తుమ్మరకుంట, మల్లెల, బూచిపల్లె, సంపతికోట గ్రామాల్లోని చెట్లను కొందరు వ్యాపారులు అక్రమంగా నరికేసి సొమ్ము చేసుకుంటున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం తెలిసినా పోలీసులు మిన్నకుండి పోతుండడంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి రోజూ నాలుగైదు ట్రాక్టర్లలో కలప దుంగలను అక్రమంగా తరలించుకు పోతున్నారు.

రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే..

కొందరు స్థానిక నాయకుల అండదండలతో రెవెన్యూ అధికారులు వృక్షాల నరికివేతకు అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.తమ పొలంలోని వృక్షాలను నరికివేసేందుకు అనుమతించాలంటూ రైతులతో రెవెన్యూ అధికారుల నుంచి అనుమతులు తీసుకుని, దగ్గరుండి మరీ వృక్షాలను నరికించి కలపను తరలించుకుని పోతున్నారు. అధికారులకు ప్రతి నెల మామూళ్లు అందుతుండడంతోనే చెట్ల నరికివేత, తరలింపు మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోందని, దీని కారణంగా మండలంలో వృక్ష సంపద రోజురోజుకు అంతరించి పోయే ప్రమాదం ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అటవీ శాఖ బీట్ అధికారి షాబీనా తాజ్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా చెట్లను అక్రమంగా నరికి తరలిస్తున్న విషయం తమ దృష్టికి రాలేదని, ఎవరైనా అక్రమంగా తరలిస్తూ పట్టుబడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎస్సీ కార్పొరేషన్‌లో మొండి బకాయిలు

- రూ.13.58 కోట్లు అప్పులు
- రికవరీపై ప్రభుత్వం దృష్టి
- బకాయిదారులకు నోటీసులు
- కొత్తరుణాల మంజూరుకు నిధులు కోసమేనా..?

కడప ఎన్టీఆర్ సర్కిల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ కార్పోరేషన్‌లో మొండిబకాయిలు పేరుకుపోతున్నాయి. ప్రభుత్వాలు ఇస్తున్న నిధుల ద్వారా ఎస్సీల్లోని అర్హులకు రుణాలు అందించి ఆ సామాజిక వర్గం ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా చర్యలు చేప డుతున్నారు. అయితే రుణాలు పొందిన లబ్ధిదారులు తిరిగి సకాలంలో చెల్లించకపోవడంతో ఎస్సీ కార్పొరేషన్ నిధులు లేమితో కొట్టుమి ట్టాడు తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించకపోవడంతో కార్పోరేషన్ నిర్వీర్యం అయిపోయింది. ఉన్న పథకాలను కూడా అటకెక్కించి ఐదేళ్ల పాటు ఎస్సీలకు తీవ్ర అన్యాయం చేశారు. ఇదిలా ఉండగా 2014-19 సంవత్సరాల మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీల్లోని అర్హులైన వారికి రుణాలు అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. ఈ రుణాలు పొందిన వారు తిరిగి చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తిరిగి కూటమి ప్రభుత్వం అధి కారంలోకి రావడంతో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఉపాధి రుణాలను అందిం చేందకు దరఖాస్తులను కూడా స్వీకరించడం జరిగింది. కానీ వివిధ కారణాలతో దరఖాస్తుల ప్రక్రియను మధ్యలోనే నిలిపివేయడంతో రుణా ల మంజూరు కూడా ప్రశ్నార్థకంగా మారుతుంది.

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాలోని అర్హులైన ఎస్సీ లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్ఎస్ఎఫ్‌డీసీ నిధుల ద్వారా 500 యూనిట్లకు 17 కోట్ల 22 లక్షల 44,554 రూపాయలు వివిధ ఉపాధి అవకాశాలు కోసం రుణాలు అందించారు. ఇందులో రవాణా సెక్టారు కింద 68 మందికి ఇన్నోవాకార్లు, 35 మందికి ఇథియోస్‌కార్లను ఇచ్చారు. నాన్ ట్రాన్స్‌పోర్టు సెక్టారు కింద 266 మందికి స్వయం ఉపాధి పథకా లను, మరో 77 మందికి ఆటోలు లాంటివి ఇచ్చారు. 54 మందికి భూమి కొను గోలు పథకం కింద 3 కోట్ల 201,66 వేల రూపాయలు రుణంగా అందించారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక ఎస్సీ కార్పోరేషన్‌కు నిధులు ఇవ్వకపోవడంతో రుణాలు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో ఎస్సీ కార్పొరేషన్ వైపు కన్నెత్తి చూసిన వారు కూడా కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో రుణాల రికవరీపై కూడా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు సిబ్బంది పెద్దగా దృష్టి పెట్టకపోవడంతో మొండి బకాయిలు పేరుకుపోయాయి.



> **రుణాలు చెల్లించి సహకరించండి**
>
> ఎస్సీ కార్పొరేషను ద్వారా స్వయం ఉపాధి కల్పన రుణాలు పొందిన లబ్ధిదారులు తిరిగి రుణాలను చెల్లించి సంస్థ అభివృద్ధికి తోడ్పడడంతో పాటు ఎస్సీ సామాజిక వర్గంలోని మరికొంత మంది అర్హుల ఆర్థికాభివృద్ధికి సహకరించాలి.
>
> -డాక్టర్ జి.రాజ్యలక్ష్మి, ఈడీ, ఎస్సీ కార్పొరేషన్

రుణాలు రాబట్టేందుకు...

ఎన్ఎస్ఎఫ్‌డీసీ పథకం కింద ఇచ్చిన రుణాల్లో రూ.13.58 కోట్ల బకా యిలు నిల్వ ఉన్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో ఇన్నోవా కార్ల పొందిన వారు ఐదు కోట్ల మూడు లక్షలా 42వేల 750 రూపాయలు, ఇతియోస్ కార్లకు సంబంధించి 86 లక్షల రూపాయలు, నాన్ ట్రాన్స్‌పోర్టు సెక్టారు కింద పొందిన రుణాలకు సంబంధించి రూ.3.51 కోట్ల బకాయిలు ఉన్నాయి. అదే విధంగా భూమి కొనుగోలు పథకం కింద 54 మందికి రూ.3.21 కోట్లు ఖర్చు చేస్తే ఒక్క రూపాయి కూడా తిరిగిరాని పరిస్థితి. దాదాపు వీరిలో చాల మంది రుణాలు చెల్లించాల్సిన గడువు కూడా తీరిపోయింది. దీంతో వీరి నుంచి రుణాలు రాబట్టేందుకు అధికారులు సమాయత్త మవుతన్నారు. లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి రుణాల వసూళ్లపై దృష్టి పెడుతున్నారు. రుణ బకాయదారులకు నోటీసులు కూడా జారీ చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది రుణాల వసూళ్లను వేగవంతం చేస్తున్నారు. ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు డాక్టర్ జి.రాజ్యలక్ష్మి సిబ్బందికి రుణ వసూళ్లపై దిశా నిర్దేశం చేస్తూ రుణాల వసూళ్లపై దృష్టి సారిస్తున్నారు.



రుణ గ్రహీతతో మాట్లాడుతున్న ఎస్సీ కార్పొరేషన్ అధికారులు

కొత్తరుణాల మంజూరు కోసమేనా...

పాత రుణాలు వసూలు అయితే కొత్తవారికి తిరిగి రుణాలు ఇచ్చే పరిస్థితి ఉంటుందని.. ఇందుకోసమే రుణ బకాయిలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఐదేళ్లపాటు రుణాల కోసం ఎదురు చూసిన ఎస్సీ సామాజిక వర్గ ప్రజలు వైసీపీ ప్రభుత్వంలో నిధులు కేటాయించకపోవడంతో విసిగిపోయారు. ఈ తరుణంలో జిల్లా అధి కార యంత్రాంగంతో పాటు కలెక్టరు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎస్సీ కార్పొరేషన్ బలోపేతానికి పాత బకాయిలు వసూళ్లే కాకుండా మరిన్ని నిధులు ఇచ్చి మెరుగైన ఉపా ధి అవకాశాలు కల్పించా లని ఎస్సీ సామాజిక వర్గ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

'తెలంగాణ అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలి'

వేంపల్లె, జూలై 18 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదిపై తెలంగాణ ప్రభుత్వం నిర్మి స్తున్న అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కాంగ్రెస్ పార్టీముఖ్య అధికారి తులసిరెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణ ప్రభు త్వం నిర్మిస్తున్న ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం అడ్డుపడదని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు చెప్పడం సమంజసం కాదన్నారు. కృష్ణానదిపై తెలంగాణ ప్రభుత్వం బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు లేకుండా, ఎవరి ఆమోదం లేకుండా 90 టీఎంసీల సామర్థ్యం పాలమూరు-రంగారెడ్డి, 30టీఎంసీల సామర్థ్యంతో డిండి ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తోందని.. వీటిని అడ్డుకో వాలని సలహా ఇచ్చారు. హంద్రీనీవా విషయంలో కాంగ్రెస్ పార్టీ కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి పనిచేయగా టీడీపీ ప్రభుత్వం చేసి నట్లు చెప్పుకోవడం శోచనీయమన్నారు. ఖర్చుపెట్టిన గణాంకాలు పరిశీలిస్తే ఎవరు ప్రాజెక్టులకు నిధులు ఖర్చుపెట్టిన విషయం తెలుస్తుందన్నారు.

పిడుగుపాటు బాధితునికి రూ.4 లక్షలు విడుదల

కలికిరి, జూలై 18 (ఆంధ్రజ్యోతి): దాదాపు మూడేళ్ల క్రితం పిడుగుపాటుకు గురై మృత్యువాత పడిన ముద్దనూరు మండలం పెనికలపాడు గ్రామానికి చెందిన రైతు మల్‌రెడ్డి వీరారెడ్డి కుమారుడు నాగిరెడ్డి కుటుంబానికి రూ.4 లక్షలు విడుదల చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2022 అక్టోబరు 19వ తేదీ పిడుగుపాటుకు గురైన నాగిరెడ్డి మరణించాడు. అప్పటి ప్రభుత్వం బాధిత కుటుంబానికి పరిహారం చెల్లించి ఊరట కల్పించి ఆదుకోవాల్సి వున్నా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. తాజాగా కడప కలెక్టరు ఈ దుర్ఘటనకు సంబంధించిన నివేదికను ఈ నెల 5న ప్రభుత్వానికి నివేదించారు. ఇందుకు ప్రభుత్వం తక్షణం స్పందించి శుక్రవారం పరిహారం నిధులు విడుదల చేసింది. వెంటనే డీబీటీ పద్ధతిలో బాధిత కుటుంబం బ్యాంకు ఖాతాలోకి రూ.4లక్షలు జమ చేయాలని కలెక్టరును ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.

జేబీ ఆసుపత్రిలో ట్యూమర్ ప్రొస్తెసిస్ ఆపరేషన్ విజయవంతం

కడప సెవెన్ రోడ్స్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): కడప నగరంలోని జేబీ ఆసుపత్రిలో శుక్రవారం ఓ మహిళకు ట్యూమర్ ప్రొస్తెసిస్ ఆపరేషన్‌ను విజయవంతంగా చేసినట్లు ఎండీ డాక్టర్ జయ భారతి తెలిపారు. ఆమె వివరాల మేరకు.. చాగలమర్రి నివాసి అయిన మహబూబ్‌చాన్ అనే మహిళ మోకాలు ఆపరేషన్ చేయించుకొని చీముపట్టి నడవ లేనిస్థితిలో జేబీ ఆసుపత్రికి వచ్చింది. డాక్టర్ జహంగీర్ బాష పరీక్షించి ఆ ఎముక పూర్తిగా పాడైందని దానిప్లేస్‌లో ఆపరేషన్ చేయాలని తెలిపారు. పేషెంట్ 120 కేజీలు ఉండడం వలన ఆపరేషన్ కష్టమైందని, ఉన్న ఎముక పూర్తిగా చెడి పోవడంతో కనీసం 2 సెంటీమీటర్ల ఎముకను తీసేసి దాని స్థానంలో ఇంప్లాంట్ అమర్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. హైదరాబాద్ నుంచి ట్యూమర్ ప్రొస్తసిస్ తెప్పించి ఆపరేషన్ చేసి పేషెంట్‌ను మరుసటి రోజు నడిపించారు. దీంతో ఎవరూ తమకు ఆపరేషన్ చేసి నడిపిస్తామని నమ్మకం కలిగించ లేదని.. డాక్టర్ జహంగీర్ బాష నమ్మకాన్ని కలిగించడంతో మేము ఆపరేషన్ చేయిం చుకున్నామని, ఇపుడు బాగా నడుస్తున్నానని పేషెంట్ తన ఆనందాన్ని వ్యక్తపరిచారు.



పేషెంట్‌ను నడిపిస్తున్న డాక్టర్ జహంగీర్‌బాషా

డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె ఆగదు



ప్రొద్దుటూరులో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రొద్దుటూరు, జూలై 18 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులతో పాటు పారిశుధ్య కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు సమ్మె ఆగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యం , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చంటి, సాల్మా న్, విజయ్‌కుమార్, రాఘవలు స్పష్టం చేశారు. మున్సిపల్ ఇంజ నీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారంతో ఆరవ రోజుకు, పారి శుధ్య కార్మికుల సమ్మె మూడో రోజుకు చేరుకుంది. దీంతో పట్ట ణంలో పారిశుధ్య సేవలతో పాటు వాటర్ వర్క్స్, ఇంజనీరింగ్ సేవ లకు అంతరాయం ఏర్పడింది. మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి గురువారం కార్మిక సంఘాల నాయకులతో జరిపిన చర్చలతో కార్మి కులు పారిశుధ్య సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా తమ డిమాండ్లు అర్థం చేసుకునేలా మున్సిపల్ కార్మికులు పట్టణంలో ర్యాలీ చేపట్టారు. మున్సిపల్ ఇంజనీరింగ్ పారిశుధ్య కార్మికులు చేప ట్టిన సమ్మెకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, వైస్ ఛైర్మెన్లు బంగారు మునిరెడ్డి, కౌన్సిల్లర్లు వంశీ మద్దతు తెలిపారు.

నకిలీ ఈ-స్టాంపుల స్కాంలో ఇద్దరిపై కేసు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి

పోరుమామిళ్ల, జూలై 18(ఆంధ్రజ్యోతి): నకిలీ ఈ-స్టాంపుల స్కాంలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండా రెడ్డి తెలిపారు. శుక్రవారం పోరుమామిళ్ల పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బద్వేలుకు చెందిన అడ్వకేట్, నోటరీ మువ్వా నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మండలంలోని రంగసముద్రం పంచాయతీ మునీర్ కాంప్లెక్స్, సెయింట్ ఆంటోనీస్ స్కూలు సందు లో ఉండే లక్ష్మీనరసింహస్వామి స్టాంపువెండర్ లక్ష్మీదేవి, ఆమె తమ్ముడు సిద్దయ్య బద్వేలుకు చెందిన మువ్వా నరసింహులుకు సంబంధించిన సంతకాలు, సీళ్లు, అలాగే ప్రొద్దుటూరుకు చెందిన రామకృష్ణ వెండర్ సంతకాలు, సీళ్ల ఫోర్జరీ చేసినట్లు ఫిర్యాదు చేశా రన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేశామన్నారు.

విభజన హక్కుల సాధనకు ఢిల్లీకి....

కడప కలెక్టరేట్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హక్కుల సాధనలో భాగంగా జిల్లా కాంగ్రెస్ నేతలు ఉద్యమానికి శుక్రవారం ఉదయం సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ బయిలుదేరి వెళ్లారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ నేత ఎస్.ఎ.సత్తార్ మాట్లాడుతూ కడపలో ఉక్కు ఫ్యాక్టరీని సెయిల్ ఆధ్వర్యంలో నిర్మించాలనే డిమాండ్‌తో పాటు విభజన హామీలు నెర వేర్చాలని ఎన్డీఏ సర్కారును ఒత్తిడి చేస్తూ ఢిల్లీలో నిరసన చేపట్టడం జరు గుతోందన్నారు. ఢిల్లీ వెళ్లిన వారిలో కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు నజీర్ అహమ్మద్, నేతలు నాసీర్ హుసేన్, నాసీర్‌ఖాన్, చంద్రశేఖర్ రెడ్డి, మహిళా నాయకురాలు శ్యామలాదేవి, నాగరత్న, అక్రమ్, హబీ బ్, గంగాధర్, తాజుద్దీన్, చాన్‌బీ తదితరలు ఉన్నారు.

ఆధిక్యంలో నెల్లూరు.... వెనుకంజలో కడప జట్లు

కడప స్పోర్ట్స్ జూలై 18 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న ఏసీఏ అండర్-16 మెన్ మల్టీడే (మూడురోజుల) క్రికెట్ టోర్నమెం టులో భాగంగా రెండో రోజైన శుక్రవారం అనంతపురం జట్టుపై నెల్లూరు జట్టు 246 పరుగుల ఆధిక్యతతో వుండగా కడప-కర్నూలు జట్ల మధ్య సాగుతున్న మరో మ్యాచ్‌లో కడప జట్టు 184 పరుగుల వెనుకంజలో వుంది. వివరాలిలా.....

కేవోఆర్ఎం క్రికెట్ మైదానంలో అనంతపురం-నెల్లూరు జట్ల మధ్య సాగుతున్న మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 59.5 ఓవర్లలో 224 పరుగు లకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయా నికి 34 ఓవర్లలో 6 వికెట్లు కోల్పో యి 93 పరుగులు చేసింది. కాగా ఓవర్‌నైట్ స్కోర్ 93 పరుగులతో తిరిగి బ్యాటింగ్‌కు దిగిన అనం తపురం జట్టు రెండో రోజైన శుక్రవారం 60.2 ఓవర్లలో 203 పరుగు లకు ఆలౌట్ అయింది. దీంతో నెల్లూరు జట్టుకు 21 పరుగుల ఆధి క్యత లభించింది. ఇందులో కిరణ్‌కుమార్ 66 పరుగులు చేశారు. కాగా నెల్లూరు జట్టు రెండో ఇన్నింగ్స్‌కు దిగి ఆట ముగిసే సమ యానికి 61 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 225 పరుగులు చేసింది. ఇందులో గురుమోహన్ 66, రిషికుమార్‌రెడ్డి 57 పరుగులు చేశా రు. దీంతో ఇప్పటివరకు నెల్లూరు జట్టు 246 పరుగుల ఆధిక్యతతో నిలిచింది.ఏసీఏ క్రికెట్ మైదానంలో కడప-కర్నూలు జట్ల మధ్య సాగు తున్న మరో మ్యాచ్‌లో కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 65.3 ఓవర్లలో 157 పరుగులకు ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. అనంతరం కడప జట్టు రెండో రోజు ఓవర్‌నైట్ స్కోర్ 54 పరు గులతో తిరిగి బ్యాటింగ్‌కు దిగి.. 51.2 ఓవర్లలో 114 పరుగులకే అన్ని వికెట్లు కోల్పో యింది. దీంతో కర్నూలు జట్టుకు 43 పరుగుల మొదటి ఇన్నింగ్స్ ఆధి క్యత లభించింది. ఇక బౌలింగ్ విభాగంలో రుత్విక్ కళ్యాణ్ 5 వికెట్లను పడగొట్టారు. కాగా, కర్నూలు జట్టు రెండో ఇన్నింగ్స్‌కు దిగి ఆట ముగిసే సమయానికి 57.5 ఓవర్లలో 140 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందు లో రోహిత్‌గౌడ్ 51 పరుగులు సాధించారు. దీంతో రెండు ఇన్నింగ్స్‌లకు కలిపి 184 పరుగుల ఆధిక్యతలో కర్నూలు జట్టు నిలిచింది.

ప్రేమించి పెళ్లిచేసుకొని... వదిలేశాడు

- నన్ను నా బిడ్డను చంపడానికి ప్రయత్నిస్తున్నాడు
- డీఎస్పీకి బాధితురాలి ఫిర్యాదు

పులివెందుల, జూలై 18 (ఆంధ్రజ్యోతి): పులివెందులకు చెందిన శ్రీపతి చక్రవర్తి అనే వ్యక్తి తనను ప్రేమించి పెళ్లి చేసుకుని గర్భిణీని చేసి మూడు నెలలకే వదిలేశాడని తిరుపతికి చెందిన కె.లావణ్య అలియాస్ రజని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తన బిడ్డను చంపేందుక ప్రయత్నిస్తున్నాడని వాపోయారు. ఈ మేరకు పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్‌కు శుక్రవారం రాత్రి ఆమె ఫిర్యాదు చేశారు. బాధితురాలి కథనం మేరకు..

తిరుపతికి చెందిన రజనీని పులివెందులకు చెందిన శ్రీపతి చక్రవర్తి తిరుపతిలో చదువుకునే సమయంలో ప్రేమిస్తున్నానంటూ వెంటపడ్డాడు. చివరకు పెద్దల అంగీకారంతో 2021 ఆగస్టు 15వ తేదీ తిరుపతిలో వివాహం చేసుకున్నాడు. అనంతరం రజని పులివెందులలోని అత్తగారింటికి వచ్చారు. దాదాపు మూడు నెలల పాటు వీరి కాపురం సజావుగా సాగింది. ఇంతలో రజనీ గర్భం దాల్చడంతో భర్త, అత్తమామల నుంచి వేధింపులు మొదలయ్యాయి. ఈ విషయం తన తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు తమ కూతురి జీవితం నాశనం చేయొద్దని అల్లుడి కుటుంబసభ్యులను ప్రాధేయపడ్డారు. అప్పటి నుంచి రజనీని శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురిచేయడం మొదలు పెట్టారు. వీరి వేధింపులు ఎక్కువ కావడంతో విధిలేని పరిస్థితిలో గర్భవతియైన కుమార్తె రజనీని ఆమె తల్లిదండ్రులు తిరుపతికి తీసుకెళ్లారు. అయితే వీరిని శ్రీపతి చక్రవర్తి బంధువుల ద్వారా బెదిరించడం మొదలు పెట్టాడు. బిడ్డ పుట్టాక కూడా అతడిలో మార్పు రాకపోగా.. బిడ్డను తీసుకొని వస్తే నిన్నూ నీ బిడ్డను చంపుతామని బెదిరించాడు. దీంతో తాను, తన బిడ్డ భయంభయంగా గడుపుతున్నామని రజని తెలిపారు. తన కుమారుడు పెద్దయితే ఆస్తిలో భాగం ఇవ్వాల్సి వస్తుందని చంపేందుకు రెండుసార్లు రెక్కీ నిర్వహించారని అన్నారు. కొన్ని నెలల క్రితం పులివెందులకు చెందిన మరొక అమ్మాయిని తనకు తెలియకుండా తన భర్త వివాహం చేసుకున్నాడన్నారు. దీనిపై తిరుపతి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానన్నారు. కానీ న్యాయం జరుగుతుందో లేదోనని.. పులివెందులకు వచ్చి డీఎస్పీ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



డీఎస్పీ మురళినాయక్‌కు ఫిర్యాదు చేస్తున్న రజని

మెప్మా కార్యాలయంలో 'ప్రైవేటు' పంచాయితీలు

- రుణాల వసూళ్లపై బెదిరింపులు

పులివెందుల రూరల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): పులివెందులలోని మెప్మా కార్యాలయంలో ప్రైవే టు వ్యక్తులు డ్వాక్రా సంఘాల విషయంలో తల దూర్చి పంచాయితీలు చేస్తున్నారు. శుక్రవా రం 12గంటల సమయంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు బ్యాంకు రుణా లు చెల్లించని వారిపట్ల దురుసుగా ప్రవర్తించారు. వివరాల్లోకి వెళి తే.. పులివెందుల మున్సిపాలిటీలో డ్వాక్రా సంఘాల ద్వారా కొందరు మహిళలు రుణాలు పొందారు. రెండేళ్ల కిందట ఒక్కొ క్కరు రూ.2లక్షలు రుణం పొందినట్లు సమాచారం. కుటుంబ పరిస్థితుల దృష్ట్యా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించలేక పోయారు. అయితే తీసుకున్న రుణానికి సంబంధించి డబ్బులు చెల్లించాలంటూ ఆర్పీలు ప్రైవేటు వ్యక్తులను రంగంలోకి దించి బెది రిం పులకు దిగారు. దీంతో ఆ మహిళలు తాము ఇప్పుడిప్పుడే ఆర్థిక భారం నుంచి బయట పడుతున్నామని, ఎలాగోలా నెలనెల చెల్లిస్తా మని బతిమాలాడారు. మీరు కట్టా ల్సింది రూ.5వేలు, రూ.10 వేలు కాదు లక్ష రూపా యలకు పైగా అప్పు ఉన్నారంటూ బెదిరిం చారు. ఈ తతంగం అంతా మెప్మా కార్యాల యంలో జరగడం గమనార్హం. ఈ విష యమై పులివెందుల మెప్మా సీఎం హరిప్రసా ద్‌రెడ్డి వివరణ ఇస్తూ... రుణం పొందిన వారు చెల్లించకుంటే బయటే చూసుకోవాలి. మెప్మా కార్యాలయంలో అడగడం పద్ధతి కాదు. అక్కడ ఉన్న సిబ్బందితో వివరణ తీసుకుంటామని తెలిపారు.



మెప్మా కార్యాలయంలో మహిళలను ప్రశ్నిస్తున్న ప్రైవేటు వ్యక్తులు

అదుపుతప్పి లారీ బోల్తా...
డ్రైవర్, క్లీనర్ మృతి




గంగాదేవి పల్లె సమీపంలో బోల్తాపడ్డ లారీ



కమల్‌సాహెబ్, ఫక్రుద్దీన్ మృతదేహాలు

ముద్దనూరు జూలై 18 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధి కడప,తాడి పత్రి హైవేరోడ్డులోని గంగాదేవిపల్లె సమీపంలో శుక్రవారం తెల్లవా రుజామున లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటనలో కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లాకు చెందిన లారీడ్రైవర్ కమల్‌సాహె బ్(64), క్లీనర్ ఫక్రుద్దీన్(45) ఇరువురు అక్కడిక్కడే మృతి చెందారు. ఎస్ఐ మైనుద్దీన్ సమాచారం మేరకు వివరాలు... బళ్లారి నుంచి చె న్నైకి లారీలో ఇనుప పైపులను తీసుకొని వెళుతున్నారు. గంగాదేవి పల్లె సమీపంలోకి రాగానే లారీ అదుపు తప్పి చీనీ తోటలోకి దూసు కెళ్లి బోల్తా పడింది. దీంతో లారీ క్యాబిన్ నుజ్జునుజ్జయ్యింది. లారీడ్రై వర్ కమల్‌సాహెబ్, క్లీనర్ ఫక్రుద్దీన్ లారీలో ఇరుక్కుపోయి మృతి చెందారు. వెంటనే సీఐ దస్తగిరి సంఘటనా స్థలానికి చేరుకొని మృ త దేహాలను అతికష్టం మీద బయటకు తీయించారు. లారీ ఓనర్ అమీర్‌ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తర లించినట్లు ఎస్ఐ తెలిపారు.

కుక్కల దాడిలో జింక మృతి



గాయపడిన జింక

మైదుకూరు రూరల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): అటవీ జింకపై కుక్కలు దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావమై మృతి చెందింది. గురువారం అడవి నుంచి ఒక జింక తప్పించు కొని బద్వేలు రోడ్డులోని సబ్‌స్టేషన్ వద్ద తిరు గుతుండగా కుక్కలు వెంబడించి జింకను గాయపరిచాయి. కాగా అక్కడే నివశిస్తున్న ముడియం ప్రసాద్ మరి కొందరి సాయంతో కుక్కల బారి నుంచి జింకను రక్షించాడు. అనంతరం ప్రథమ చికిత్స చేసి ఫారెస్ట్ అధి కారు లకు అప్పగించారు. అయితే గాయపడిన జింకకు మైదుకూరు వెటర్నరీ ఆసుపత్రిలో చికిత్స నిర్వహించినా.. తీవ్ర రక్తస్రావం కావడంతో మృతి చెందినట్లు ప్రొద్దుటూరు ఫారెస్ట్ అధికారి హేమాంజలి తెలి పారు. అధికారుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి నట్లు ఆమె తెలిపారు.

మున్సిపల్ ఉర్దూ హైస్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే



కడప నాగరాజుపేట, జూలై18 (ఆంధ్రజ్యోతి): నగరంలోని అగాడి స్ట్రీట్‌లో ఉన్న మున్సిపల్ ఉర్దూ హైస్కూల్‌ను శుక్రవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆర్.మాధవి సందర్శించారు. ఇటీవల ప్రజాదర్బార్ నిర్వహించగా అందులో హైస్కూల్‌కు సంబంధించిన ఫిర్యాదులు అందడంతో ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాల పరిస్థితులపై ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు అందించిన విన్నపాలు స్వయంగా పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టంగా సూచించారు.

డ్రోన్,శక్తి టీంల నిఘాలో విద్యాసంస్థలు

కడప క్రైం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : నగరం లోని కళాశాలలు, పాఠశాలల సమీపంలో ఆకతాయిల ఆట కట్టించే ందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నారు. శుక్రవారం ఉదయం శక్తి టీంల ఆధ్వర్యంలో ఆయా కళాశాలలు, పాఠశాలల వద్ద బాలికలు, మహిళలకు భద్రతపై భరోసా కల్పిస్తూ అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిపై దృష్టి సారించారు.ఆకతాయిలను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించేందుకు వీలుగా చర్యలు చేపట్టారు.మహిళా పోలీసుస్టేషన్ సీఐ ఎల్లమరాజు, ఏహెచ్‌టీయూ ఎస్ఐశాంతమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

వల్లూరు, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గణేశ్‌పురంలో నిర్వహించే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి హాజరవుతారని అధికారులు తెలిపారు. అంతకు ముందు వల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి బ్యాంకు వద్ద నూతన అధ్యక్షుడిగా లేబాక నాగేశ్వర్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి హాజరై అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే ఈ ప్రమాణ స్వీకారానికి టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి కూడా హాజరవుతారని కార్యనిర్వాహకులు తెలిపారు.

జీవన ఎరువులు ఉపయోగించుకోవాలి



రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ సుమతి

సీకేదిన్నె, జూలై 18 (ఆంధ్రజ్యోతి): జీవన ఎరువుల ఉపయోగాన్ని రైతులు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహాయ పరిశోధన సంచాలకురాలు డాక్టర్ సుమతి తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరులో జరుగుతున్న వివిధ రకాల జీవ ఎరువులను ఉపయోగించే విధానం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు సమగ్ర పోషక యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమంలో ఆమె శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని వనరులను సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. స్వల్పకాలిక లాభాల నుంచి దీర్ఘకాలిక లాభాలుగా మార్చడానికి ఇది మంచి అవకాశం అన్నారు. మొక్కలకు సమతుల పోషణను అందించి దిగుబడులు పెంచుకునేందుకు ఉపయోగపడుతాయన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పోషకాలు, వాటి విలువలు తెలుసుకుని రైతులు ఉపయోగించాలన్నారు. ఏ పంటలకు ఎంత శాతం ఎరువులు అవసరమో భూసార పరీక్షల ద్వారా గుర్తించి వాడాలన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు శిల్పకళ, ప్రత్యూష, రైతులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ ఫలితాల్లో కడప కార్పొరేషన్‌కు 3వ స్థానం

కడప ఎర్రముక్కపల్లె, జూలై 18 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 ఫలితాల్లో దేశవ్యాప్తంగా 31వ స్థానం, రాష్ట్రవ్యాప్తంగా 3వ స్థానంలో స్వచ్ఛ కడపగా నిలిచిందని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. శుక్రవారం కడప నగరం ద్వారకానగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సర కాలంగా మన కడప, స్వచ్ఛ కడప కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి వారానికి రెండు డివిజన్లుఎంచుకొని,మూడు డివిజన్లు పరిశీలించడతో మూడోస్థానం సాధించామన్నారు. పబ్లిక్ టాయిలెట్లు ఉన్నాయని, అయితే పరిశుభ్రత లేదని, పరిశుభ్రత దిశగా దృష్టిసారించాల్సి ఉందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం మాట్లాడుతూ 90ఆటోల ద్వారా ఇంటింటి చెత్తను సేకరిస్తున్నామన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే క్రిష్ణచైతన్య రెడ్డి

పెండ్లిమర్రి, జూలై 18 (ఆంధ్రజ్యోతి):అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి తెలిపారు.మండల పరిధిలోని పగడాలపల్లె గ్రామంలో శుక్రవారం సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,అన్నదాత సుఖీభవ అమలు కానునాయన్నారు. ప్రజలనుంచి వచ్చిన వినతులను స్వీకరించి అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి పరిష్కారం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనూరాధ, ఎంపీడీవో జగన్ మోహన్ రెడ్డి, సర్పంచ్, మండల టీడీపీ అధ్యక్షుడు గంగిరెడ్డి,క్లస్టర్ ఇన్‌చార్జ్ కిషోర్ రెడ్డి, ఆరవేటి చంద్రారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు సురేంద్రారెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

శక్తియాప్ సేవలు వినియోగించుకోండి

కడప క్రైం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : శక్తి యాప్‌పై మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని శక్తి టీం మహిళా ఎస్ఐ శాంతమ్మ పేర్కొన్నారు. శక్తి యాప్ ఆవశ్యకత ప్రాధాన్యత గురించి శుక్రవారం కడప నగరంలోని కోటిరెడ్డిమహిళా డిగ్రీకళాశాల విద్యార్థులకు శక్తి టీం మహిళా ఎస్ఐ శాంతమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాలపై డయల్ 100, 112, చైల్డ్ లైన్ 1098, గృహ హింస 181, మహిళా వేధింపులు 1091, సైబ ర్ టోల్ ఫ్రీ 1930, సైబర్ మిత్ర సంబంధిత పోలీసు వారికి తక్షణమే స్పందించి పోలీసు వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని మహిళా ఎస్ఐ శాంతమ్మ సూచించారు.

ఉపాధ్యాయుల వేతన సమస్యలు పరిష్కరించాలి

కడప ఎడ్యుకేషన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): జూన్ నెలలో జరిగిన టీచర్ల బదిలీలలో రీఅపోర్షన్‌లో భాగంగా నూతన పాఠశాలలో చేరిన ఉపాధ్యాయులకు వెంటనే పొజిషన్ ఐడీలను కేటాయించి జూన్ నెల నుంచి వేతనాలు చెల్లించడానికి అవసరమైన చర్యలు తీసుకొని వేతన సమస్యలను పరిష్కరిచానలి ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యామ్‌సుందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా ఖజానాశాఖ కార్యాలయంలో ఉప సంచాలకుడు వెంకటేశ్వర్లుకి వినతిపత్రం సమర్పించారు.జిల్లా అధ్యక్షుడు ఖాదర్ బాష, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు హరిబాబు, జిల్లా కౌన్సిలర్లు రామచంద్రారెడ్డి, రామసుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పీజీ పరీక్షలను తనిఖీ చేసిన వైవీయూ వీసీ

కడప ఎడ్యుకేషన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): యోగి వేమన విశ్వవిద్యాలయ పోస్ట్‌గ్రాడ్యుయేషన్ రెండో సెమిస్టర్ పరీక్షలను వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు తనిఖీ చేశారు. శుక్రవారం వైవీయూ పీజీ కళాశాల కేంద్రాన్ని పరిశీలించారు. విద్యార్థులహాల్ టికెట్లను చూశారు. వసతుల గురించి ఆరాతీశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణలో తీసుకుంటున్న జాగ్రత్తలను చీఫ్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ కాత్యాయని వివరించారు.

విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు

యోగివేమన విశ్వవిద్యాలయం వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకూడదని నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు అధికారులకు, సిబ్బందికి ఆదేశాలిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన వసతి గృహాలను, మెస్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు.వీసీ వెంట వైవీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్, వసతి గృహాల చీఫ్ వార్డన్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, ప్రొద్దుటూరు వైవీయూ డాక్టర్ వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జయరామిరెడ్డి, సమన్వయకర్త డాక్టర్ రెడ్డయ్య, వార్డన్లు ఉన్నారు.

అనుమతి లేకుండా ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తే చర్యలు : డీఎస్పీ

కడప క్రైం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : అనుమతులు లేకుండా ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలంటే కడప కార్పోరేషన్ అధికారుల అనుమతి ఉండాలని సూచించారు. కడప డీఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ప్రింటింగ్ ప్రెస్ వారికి ఫ్లెక్సీ దుకాణదారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1వ పట్టణ సీఐ రామక్రిష్ణ ఇతర పోలీసులు పాల్గొన్నారు

తిరుమంజన సేవలో ఎమ్మెల్యే మాధవి

కడప కల్చరల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఆడికృత్తిక మహోత్సవం సందర్భంగా నగర మహావీర్ సర్కిల్ వద్ద వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం తిరుమంజనసేవా కార్యక్రమం జరిగింది. స్వామి వారి ఆలయానికి కడప ఎమ్మెల్యే మాధవి విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తిరుమంజనసేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నూతంగా ఆలయంలో ఏర్పాటుచేసిన 18 అడుగుల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహానికి అభిషేకం గావించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు రెడ్డప్పగారి శ్రావణ్‌రాజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తుకు బానిసలు కావద్దు

పులివెందుల, జూలై 18 (ఆంధ్రజ్యోతి): యువత మత్తుపదార్థాలకు బానిసలవకుండా దూరంగా ఉండాలని అర్బన్ సీఐ చాంద్‌బాష పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థినిలకు అవగాహన సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి సీఐ చాంద్‌బాష ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్ నాగేశ్వర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ బాల నారాయణ, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానం అమలు చేయాలి

కడప ఎడ్యుకేషన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పింఛన్ విధానం అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశారు. లేకుంటే కోర్టు ద్వారానైనా తమ హక్కులను సాధించుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయ ఫోరం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కలెక్టరేట్ ఎదుట 2003 డీఎస్సీ ఉపాధ్యాయ ఫోరం జిల్లా కన్వీనర్ గుజ్జల తిరుపాల్ అధ్యక్షతన శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలియజేసి ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పాఠశాల పాయింట్‌కే బియ్యం సరఫరాచేయాలి : ఎస్టీయూ

కడప ఎడ్యుకేషన్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): పాఠశాల పాయింట్‌కే సన్నబియ్యం చేర్చేలా తగు చర్యలు తీసుకోవాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ బాష డిమాండ్ చేశారు. శుక్రవారం కడప డీఆర్‌ఓకి రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) పక్షాన జిల్లా ఆర్థిక ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డితో కలిసి ఆయన వినతిపత్రం అందించారు. దీనిపై ఆర్డీఓ స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని తెలియజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ సీనియర్ నాయకులు శివారెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేయాలి

కడప మారుతీనగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): నగర బిల్టప్, రియాజ్ థియేటర్ సమీప లోహియానగర్ క్రాస్ వద్ద తరచూ రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్న నేపథ్యంలో అక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుచేయాలని బేడ బుడగజంగం జిల్లా అధ్యక్షుడు ధూపం రాజు అధికారులను కోరారు. శుక్రవారం నగర లోహియానగర్‌లో ఉన్న బేడ బుడగ జంగం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

దాదా కాల్వ పూడికతీతకు శ్రీకారం



కడప మారుతీనగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): నగర 49వ డివిజన్ ఆలంఖాన్‌పల్లె లోని దాదా కాల్వ ఇటీవ ల కొన్ని సంవత్సర కాలంగా పూడికతీయని కారణంగా కంపు కొడుతోంది. ఈ విషయంగా ఈనెల 16న ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం వెలువడిన సంగతి తెలిసిందే. దీంతో కడప కార్పొరేషన్ అధికారులు దాదా కాల్వ పూడికతీతకు శుక్రవారం శ్రీకారం చుట్టారు.

రేపు వేంపల్లెలో మెగా వైద్య శిబిరం

వేంపల్లె, జూలై 18 (ఆంధ్రజ్యోతి): మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వేంపల్లె చైతన్యహైస్కూల్లో మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మానవత ఛైర్మన్ చక్రపాణిరెడ్డి తెలిపారు. తిరుపతికి చెందిన రమాదేవి మల్టీసూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో కీళ్ల, ఎముకలు, ఊపిరితిత్తులు,చెవి, ముక్కు, టైఫాయిడ్, మలేరియా, స్త్రీసంబంధిత వ్యాధులు, న్యూరాలజీకి సంబంధించిన ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఉచిత వైద్యశిబిరం ఉంటుందని తెలిపారు.

వికలాంగులు, వృద్ధులు ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

వల్లూరు, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని దివ్యాంగులు,వయోవృద్ధులు సహాయ జీవన పరికరాల పంపిణీ కోసం జిల్లాపరిపాలన శాఖ, భారత ప్రభుత్వం ఆదేశాలతో ఆగస్టు 4న కమలాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఉచిత శిబిరాలు ఏర్పాటు చేసిందని ఎంపీడీవో రఘురాం తెలిపారు. ఈ శిబిరంలో దివ్యాంగులకు ఉచిత పరీక్షలు నిర్వహించి వారికి అవసరం అయ్యే చేతికర్రలు, వాకర్లు, మూడు కాళ్ల కర్రలు, నాలుగు కాళ్ల కర్రలను వీల్‌ఛైర్లు, వినికిడి యంత్రాలు, బ్యాటరీ సైకిళ్లు, మూడుచక్రాల సైకిళ్లు తదితర వాటిని అందిస్తారని ఎంపీడీవో తెలిపారు. వల్లూరు మండల పరిధిలోని వయోవృద్ధులు, వికలాంగులు తమ గ్రామపరిధిలో ఉండే గ్రామ సచివాలయాలకు వెళ్లి పంచాయతీ కార్యదర్శిని కానీ, వెల్ఫేర్ అసిస్టెంటుతో కలిసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.

చలో విజయవాడను దిగ్విజయం చేయండి

కడప మారుతీనగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ రంగంలోని నిర్వాహక ప్రమాదాలు, కార్మిక హక్కులపట్ల సాగుతున్న అన్యాయాలను ఎదుర్కొనే లక్ష్యంతో ఏఐటీయూసీ అనుబంధ విద్యుత్ ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 21న తలపెట్టిన చలో విజయవాడ-చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు తరలిరావాలని ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బండి రామలింగారెడ్డి, పిలుపునిచ్చారు. ఆ మేరకు శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. మల్లికార్జునరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి నాగసుబ్బారెడ్డి, ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ యూనియన్ జిల్లా కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, బిల్ లీడర్స్ యూనియన్ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సులువుగా ఇంటి నిర్మాణ అనుమతులు : కమిషనర్

పులివెందుల రూరల్, జూలై 18 (ఆంధ్ర జ్యోతి): ఇకపై ఇంటి నిర్మాణ అనుమతులు సులువుగా పొంద వచ్చని మున్సిపల్ కమిషనర్ రాముడు తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ సమావేశ హాలులో బిల్డర్లు, ఎల్‌టీపీ (లైసెన్స్ కలిగిన నిపుణులు) లు, టౌన్‌ప్లానింగ్ సిబ్బందితో భవన నిర్మాణ అనుమతులు, స్వీయధృవీకరణ పథకం మార్గదర్శకాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్మాణ అనుమతుల కోసం ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఇల్లు నిర్మించాలనుకుంటున్న ఖాళీస్థలం ఫొటో, దస్తావేజులు, వాటి లింక్ డాక్యుమెంట్లు, ఈసీ, ఖాళీ స్థలానికి చెల్లిస్తున్న పన్ను రసీదు ఇలా ఎల్టీపీలు అడిగిన వివరాలు, దస్తావేజులు అందించి వాటిపై సంతకాలు చేసి, ఫీజులు చెల్లిస్తే డీపీఎంఎస్ పోర్టల్‌లో అనుమతులు మంజూరు అవుతాయన్నారు. కానీ భవన యజమానులుప్లాన్ ప్రకారమే నిర్మాణపనులు చేపట్టాలన్నారు. అలాగే ప్రభుత్వం నూతనంగా జారీ చేసినమార్గదర్శకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీఓ అజయ్‌కుమార్ తదితరులుపాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్సీ



పులివెందుల, జూలై 18 (ఆంధ్రజ్యోతి): పులివెందుల జూనియర్ కళాశాలను ఎమ్మెల్సీ రాం గోపాల్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో ఆయన కళాశాలకు వచ్చారు. ఇక్కడ కళాశాలలోని రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే అక్కడున్న వైస్ ప్రిన్సిపాల్ (ఏజీఎంసీ) సుదర్శన్‌రెడ్డి, కళాశాల పనితీరుపై మాట్లాడారు. లెక్చరర్లు, కళాశాల సిబ్బందితో మాట్లాడారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గుండెజబ్బుతో బాధపడుతున్న విద్యార్థి ఆరోగ్యంపై మాట్లాడారు. కడపరిమ్స్‌లో చికిత్స చేయిస్తామని ఆ విద్యార్థికి హామీ ఇచ్చారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల రాఘవరెడ్డి, మహేష్, జ్ఞానేశ్వర్, శ్రీను పాల్గొన్నారు.

గండికోటలో హత్యపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి



పలుపార్టీల ఆధ్వర్యంలో అంబేడ్కర్‌సర్కిల్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న నాయకులు

కడపసెవెన్ రోడ్స్‌జూలై 18 (ఆంధ్రజ్యోతి): గండికోట హత్యపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడప అంబేడ్కర్ సర్కిల్‌లో కొవ్వొత్తులతో నివాళికార్యక్రమం చేపట్టారు. హత్యపై పూర్తిస్థాయి విచారణ జరిపిదోషులను శిక్షించాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డీఎం ఓబులేసుయాదవ్ కోరారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక సీమ కన్వీనర్ అంజనేయులు, డీఎస్పీ, సీపీఐఎంఎల్, ఎంఆర్‌పీ, ఎస్‌టీఎఫ్, హేతువాద సంఘం, సీఆర్‌వీ, తదితరులు పాల్గొన్నారు.

వారానికి ఒకసారి నీటితొట్లు శుభ్రం చేయాలి

కడప కలెక్టరేట్, జూలై 18 (ఆంధ్రజ్యోతి):ప్రతి ఇంట్లో వారానికి ఒకసారి తప్పకుండా ఇంట్లో తొట్లు, కుండలు, బానలు ఇతరత్రాలను శుభ్రం చేసి ఆరబెట్టాలని అపుడే దోమల ఉత్పత్తిని అరి కట్టవచ్చని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ జమాల్ బాషా అన్నారు. శుక్రవారం నగరంలోని మాసాపేటలో జరుగుతున్న డ్రైడే-ఫ్రైడే కార్యక్రమాన్ని జోనల్ అధికారి అకస్మిక తనిఖీ చేసి దోమల కాటు వల్ల వచ్చు వ్యాధులు, అరికట్టుటకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు ప్రతి రోజు గ్రామాల కెళ్లి జ్వరం వచ్చిన వారి నుంచి రక్త పూతలు తీయాలన్నారు ఈకార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి నిత్యపూజయ్య, సబ్ యూనిట్ అధికారి నాగలక్ష్మీరెడ్డి, జోనల్ మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సింహాద్రిపురం..: దోమల ఉత్పత్తి కేంద్రాలైన కాలువలు, నిల్వ నీటి గుంతలలో అబేట్ మందు పిచికారీ చేయడం వల్ల దోమల లార్వాను నిర్మూలన చేయవచ్చని పులివెందుల మలేరియా సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోవరంగుట్టపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లోమడ గ్రామంలో దోమల నివారణ చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి ఖాదర్‌బాషా, హెల్త్ సూపర్‌వైజర్ ఖలీల్ బాషా, హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్న, ఎంఎల్‌హెచ్‌పి రెడ్డమ్మ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

'విచ్ఛిన్న రాజకీయాలతో పాలన సాగుతోంది'

కడపసెవెన్ రోడ్స్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని,కేవలం విచ్ఛిన్న రాజకీయాలతోనే పాలన సాగుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జి.ఈశ్వరయ్య విమర్శించారు. భారత కమ్యూనిస్టు పార్టీ కడపనగర సమితి 7వ మహాసభలు శుక్రవారం నగరంలో జరిగాయి. తొలుత కడప నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి సంధ్య సర్కిల్, ఎర్రముక్కపల్లె సర్కిల్, గాంధీనగర్, మున్సిపల్ హైస్కూల్ మీదుగా విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ సమావేశం మందిరం వరకు ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

శాకంబరిదేవిగా గంగాభవానీ



చెన్నూరు, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : ఆషాఢమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా స్థానిక బెస్తకాలనీలో కొలువై ఉన్న గంగాభవానీ అమ్మవారిని శాకంబరిదేవిగా అలంకరించారు.అమ్మవారికి సారె, చీర సమర్పించారు.

కడప కల్చరల్..: నగర ఆకులవీధిలో వెలసిన రాజరాజేశ్వరీదేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారిని శాకంబరి అలంకారం చేశారు. భక్తుల భారీ సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

హౌసింగ్ ఏఈగా శ్రీనివాసులు

అట్లూరు, జూలై 18(ఆంధ్రజ్యోతి): అట్లూరు హౌసింగ్ ఏఈగా శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన అశోక్‌రెడ్డి బద్వేలుకు బదిలీ అయ్యారు. శ్రీనివాసులు కర్నూలు టౌన్‌లో పనిచేస్తూ అట్లూరుకు బదిలీపై వచ్చారు. శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎంపీడీవో వెంగమునిరెడ్డిని కలిశారు.

సామాజిక భద్రత బీమా పథకాలపై అవగాహన ఉండాలి

ముద్దనూరు, జూలై 18(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక భద్రతా బీమా పథకాలపై అవగాహన కల్గి ఉండాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ వీరయ్య సూచించారు. మండల పరిధిలోని దేనేపల్లి గ్రామంలో శుక్రవారం జనసురక్షా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన మంత్రి జనధన్‌యోజన, జీవనజ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన వంటి కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణయ్య, వీఐడీఎస్ సంస్థ ప్రతినిధి గోవర్ధన్, వెలుగు సీసీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని హంతకులను కఠినంగా శిక్షించాలి

ప్రొద్దుటూరు టౌన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): గండికోటలో మైనర్ విద్యార్థిని హంతకులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్.ఇర్ఫాన్ బాష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గండికోటలో మైనర్ విద్యార్థినిని దారుణంగా హత్య చేశారన్నారు. విద్యార్థిని హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. నిందితులను కఠినంగా శిక్షించినప్పుడే పరిస్థితులు అదుపులో ఉంటాయన్నారు.

కొద్దిపాటి వర్షం.. దారులన్నీ జలసంద్రం



నీటమునిగిన త్యాగరాజుకాలనీ

బద్వేలుటౌన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): బద్వేలు మున్సిపాలిటీలో వర్షం వచ్చిందంటే చాలు.. ప్రధాన రహదారులన్నీ జలమయమవుతున్నాయి. కొన్ని వీధుల్లో వర్షపునీరు యేరులై ప్రవహిస్తుంది. ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో కొద్దిపాటి వర్షం వచ్చినా ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. గురువారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని జాతీయరహదారి మైదుకూరురోడ్డులో, వాసవీ శ్మశానవాటిక వద్ద, స్టేట్‌బ్యాంక్ వద్ద, హెచ్‌పీ పెట్రోలు బంకు వద్ద వర్షపునీరు మురుగునీరు యేరులై ప్రవహిస్తున్నాయి. కొన్ని ఏరియాల్లో వర్షపునీరు ఇళ్లలోకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని త్యాగరాజుకాలనీ, వెంకటయ్యనగర్, పోరుమామిళ్లరోడ్డులోని మంగళవీధి, తదితర కొన్ని కాలనీల్లో నీరు మోకాళ్లలోతు ప్రవహిస్తోంది. దీనికి ప్రధాన కారణం బద్వేలు మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడమేనని, దీంతో వర్షపునీరు ప్రధాన రహదారులపై, వీధిరోడ్లపై మురుగునీటితో కలిసి ప్రవహిస్తుండటంతో ఇళ్ల ముందు దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. దోమలు ప్రబలి అనారోగ్యాలపాలవుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపాలిటీలో శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను నిర్మించి మురుగునీటి కష్టాల నుంచి విముక్తి కల్పించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.



జలమయమైన రహదారిలో ప్రజల అవస్థలు



అపార్ట్‌మెంట్‌లోకి చేరిన మురుగునీరు



చెరువును తలపిస్తున్న జాతీయ రహదారి

డాక్టర్లపై దాడి చేయడం అమానుషం



పోరుమామిళ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్లు

పోరుమామిళ్ల, జూలై 18(ఆంధ్రజ్యోతి): పాలమూరులో వైద్యుడిపై దాడి చేయడం అమానుషమని పోరుమామిళ్ల డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు కళ్యాన్‌చక్రవర్తి అన్నారు. పాలమూరులో వైద్యుడిపై జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం పోరుమామిళ్ల డాక్టర్లు అంబేడ్కర్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలు పోసే డాక్టర్లపై దాడులు చేయడం సమంజసం కాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. బాలక్రిష్ణారెడ్డి, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

కాశినాయన, జూలై 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని నర్సాపురం, కోడిగుడ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం నుండి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో నిర్మల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులపాటు సాగే ఈ సమావేశాలకు ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు పాల్గొంటారన్నారు. శనివారం సగం మంది ఉపాధ్యాయులు, మిగిలినవారు రెండో రోజు సోమవారం నాటి సమావేశంలో పాల్గొంటారన్నారు.

'ప్రజల భాగస్వామ్యం అవసరం'

కలసపాడు, జూలై 18(ఆంధ్రజ్యోతి): దోమలను అరికట్టేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని, తద్వారా దోమల వల్ల సంభవించే వ్యాధులను నివారించవచ్చని మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ నరసింహారెడ్డి అన్నారు. డెంగ్యూ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కలసపాడు పీహెచ్‌సీ, పెండ్లిమర్రి కస్తూర్బా పాఠశాలలో ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సౌజన్య మాట్లాడుతూ జ్వరం వచ్చిన వెంటనే ఆర్‌ఎంపీల వద్దకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. దోమతెరలు కచ్చితంగా వాడి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డిజ్యోతి, ఏఎన్‌ఎం వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 18: ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని డాక్టర్ హిమబిందు తెలిపారు. జాతీయ డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మలేరియా, డెంగ్యూ జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. దీనివల్ల ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొనడంతో మెరుగైన ఆరోగ్యం సమాకూరుతుందన్నారు. సబ్ యూనిట్ ఆఫీసర్ సాధు శ్రీనివాసులు, సీవోఎంపీ సుబ్బారెడ్డి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రొద్దుటూరులో అర్బన్, రూరల్ తహసీల్దారు కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

ప్రొద్దుటూరు, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరులో జనాభాను బట్టి అర్బన్, రూరల్ తహసీల్దారు కార్యాలయాలు ఏర్పాటు చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రెండు తహసీల్దారు కార్యాలయాల ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాసినట్లు తెలిపారు. రాజుపాళెం జనాభా 45 వేలు అని, అక్కడ మండలానికి ఒక్క తహసీల్దారు వున్నారన్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ జనాభా 1,30,000 అలాగే మండల జనాభా మరో 50వేలు వుందన్నారు. ఇంత జనాభాకు ప్రొద్దుటూరు తహసీల్దారు కార్యాలయంలో సేవలందించాలంటే కష్టతరమన్నారు. అందువల్ల మున్సిపాలిటీకి మండలానికి ఒక్కొక్కటి చొప్పున రెండు కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు.

బెల్టుషాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి

బ్రహ్మంగారిమఠం, జూలై 18(ఆంధ్రజ్యోతి): మండలంలో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్టుషాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో బెల్టుషాపులు అధికమవుతున్నాయని, రైతుబజార్లలో కూరగాయలు మాదిరి విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారని వాపోయారు. ఈ విషయాన్ని ఎక్సైజ్ అధికారులకు తెలిసినా స్పందించడం లేదని ఆరోపించారు. బెల్టుషాపులకు కూతవేటు దూరంలోనే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలున్నాయని, దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే బెల్టుషాపులు ఎత్తేసేందుకు ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే ప్రజలందరినీ ఐక్యం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు గోవిందు, హరి, సుబ్బమ్మ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇక ఇంటి నుంచే తపాలా సేవలు

● ప్రొద్దుటూరు పోస్టల్ సూపరింటెండెంట్ కిరణ్

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 18(ఆంధ్రజ్యోతి): తపాలా శాఖ ఆధునీకరణలో భాగంగా అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ 2.0 ద్వారా వినియోగదారులు ఇంటి నుంచే సెల్‌ఫోన్ ద్వారా వివిధ తపాలా సేవలను సులభంగా పొందే సౌకర్యాన్ని కల్పిస్తున్నామని ప్రొద్దుటూరు పోస్టల్ సూపరింటెండెంట్ జి. కిరణ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుంచి ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలోని 376 తపాలా కార్యాలయాల్లో అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ 2.0ను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కొత్త విధానం అమలుకు సన్నాహక చర్యల్లో భాగంగా ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు ప్రొద్దుటూరు, పులివెందుల హెడ్ పోస్టాఫీసులతో పాటు డివిజన్‌లోని 49 సబ్ పోస్టాఫీసులు, 325 బ్రాంచ్ పోస్టాఫీసులలో అన్ని విధాల లావాదేవీలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని తెలిపారు. ఈ సమయంలో సాంకేతిక నవీకరణ, సిస్టం మరమ్మతులు, సిబ్బందికి శిక్షణ చేపడతామన్నారు. మరిన్ని వివరాల కోసం వినియోగదారులు సమీప తపాలా కార్యాలయం, తపాలా శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

బ్రహ్మంగారి మాస కల్యాణోత్సవానికి రూ.లక్ష విరాళం

బ్రహ్మంగారిమఠం, జూలై 18(ఆంధ్రజ్యోతి): కాలజ్ఞాన కర్త మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సమేత గోవిందమాంబ మాస కల్యాణ మహోత్సవానికి ఆస్ట్రేలియా వాస్తవ్యుడు మంజునాథ్, స్వాతి దంపతులు శుక్రవారం రూ.లక్ష విరాళాన్ని అందించినట్లు దేవస్థాన ఫిట్‌పర్సన్ శంకరబాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి మాస కల్యాణ మహోత్సవాన్ని చేయించేవారు రూ.1,01,016 చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.



రూ.లక్ష విరాళం అందించిన మంజునాథ్

తిమ్మరాజుపల్లి మంచినీటి సమస్య పరిష్కారం

బద్వేలు/బద్వేలు రూరల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): బద్వేలు మండల పరిధిలోని అనంతరాజపురం పంచాయతీ, తిమ్మరాజుపల్లి గ్రామంలో గత రెండు రోజులుగా కరెంటు సమస్య, తాగునీటి సమస్య తీవ్రంగా ఉంటోంది. ఈ సమస్యను మాజీ ఎమ్మెల్యే విజయమ్మ దృష్టికి తీసుకెళ్లగా ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడి తాగునీటి సమస్య పరిష్కారానికి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. తక్షణమే అధికారులు స్పందించి విద్యుత్, నీటి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామస్థులు విజయమ్మకు కృతజ్ఞతలు తెలిపారు.



ట్యాంకర్‌తో మంచినీటిని అందిస్తున్న దృశ్యం

వైభవంగా గ్రామదేవతలకు చీర-సారె

ఎర్రగుంట్ల, జూలై 18(ఆంధ్రజ్యోతి): ఆశాఢమాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని గ్రామదేవతలకు చీర-సారె కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఎర్రగుంట్ల ఏరువాక గంగమ్మ ఆలయం నుంచి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం నడివూరు రామాలయంలో పూజలు నిర్వహించి అక్కడి నుంచి పెద్దమ్మకు చీరసారె, నైవేద్యం సమర్పించారు. అక్కడి నుంచి ఊరేగింపుగా ముద్దనూరు రోడ్డులో వెలసిన చౌడమ్మ అమ్మవారికి, అనంతరం అంకమ్మ అమ్మవారికి చీరసారె, నైవేద్యం సమర్పించారు. సాయంత్రం ఏరువాకగంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో రాత్రి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



అమ్మవార్లకు చీర-సారె తీసుకొస్తున్న భక్తులు

జమ్మలమడుగు 5వ వార్డులో టీడీపీ కరపత్రాలు అందిస్తున్న భూపేశ్‌రెడ్డి



అభివృద్ధి, సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

● టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి

జమ్మలమడుగు, జూలై 18(ఆంధ్రజ్యోతి): అర్హులైనవారందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దేవగుడి భూపేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మున్సిపాలిటీ పరిధిలోని నాగులకట్ట వీధి 5, 6 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జంబాపురం రమణారెడ్డి, కుండా తిరుమలదాసు, మోరగుడి ధనుంజయ, గౌస్ అహమ్మద్, గోమడుగు రవి, ఐఎల్ చిన్న పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

జమ్మలమడుగు, జూలై 18(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి దేవగుడి భూపేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో 37 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి రూ.36,41,286 చెక్కులను పంపిణీ చేశారు. జమ్మలమడుగు, మైలవరం, ఎర్రగుంట్ల తదితర ప్రాంతాల బాధితులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. మార్కెట్‌యార్డు చైర్మన్ సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, నల్లగట్ల బూసిరెడ్డి, సర్పంచు పుల్లారెడ్డి, నవనీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

క్షయ నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ

జమ్మలమడుగు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి చేతుల మీదుగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఇంటెన్సీ ఫైర్ చాంపియన్ జాతీయ క్షయ నిర్మూలన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధిపట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రధానంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు శూన్యం



సెంచరీ పరిశ్రమ పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న దృశ్యం

గోపవరం, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూముల పరిరక్షణలో ప్రభుత్వానివి ఆర్భాటపు ప్రకటనలే తప్ప ఆచరణలో శూన్యమని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్రకార్యదర్శి బంగారు రావు అన్నారు. శుక్రవారం ఉదయం గోపవరం మండలంలోని సెంచరీ పరిశ్రమ పక్కనే ఉన్న 1557 సర్వేనెంబరులోని ప్రభుత్వ భూమిని స్థానిక బద్వేలు నియోజకవర్గ పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున అర్హులైన పేదలకు ఇంటిస్థలాలు మంజూరు చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇంతవరకు కంటితుడుపు చర్యలు మినహా సాధించిందేమీ లేదన్నారు. తక్షణమే బినామీ భూములను స్వాధీనం చేసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు సంగటి చంద్రశేఖర్, నియోజకవర్గ కార్యదర్శి చంద్రమోహన్‌రాజు, జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, అనిల్, బాబు, విజయరావు పాల్గొన్నారు.

24న చౌడమ్మ జయంతి

కొండాపురం, జూలై 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని టి.కోడూరు గ్రామంలో వెలసిన చౌడమ్మ అమ్మవారి జయంతి ఉత్సవాన్ని ఈనెల 24వ తేదీన నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. 23వ తేదీ రాత్రి అమ్మవారి కలశ ఊరేగింపు, బలిహరణ, అష్టదిగ్బంధ పూజ, 24న తెల్లవారుజామున జ్యోతుల మహోత్సవం, అమ్మవారి ఊరేగింపు, రాత్రికి ఊంజలసేవ, మంగళహారతి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని, భక్తులు విరివిరిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యేది ప్యాకేజీల సిస్టమ్..

● మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర

మైదుకూరు రూరల్, జూలై 18(ఆంధ్రజ్యోతి): పార్టీ టికెట్‌కు ఒక ప్యాకేజీ.. చైర్మన్ పదవికి ఒక ప్యాకేజీ.. రెండున్నర ఏళ్లకు ఒక ప్యాకేజీ.. ఇలా మీదంతా ప్యాకేజీల సిస్టమే కదా అని మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర ఆరోపించారు. మైదుకూరు మున్సిపల్ చైర్మన్ పదవికి ముచ్చటగా మూడు ప్యాకేజీలు మమ్మల్ని అడగలేదా అని మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిపై ధ్వజమెత్తారు. శుక్రవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను చైర్మన్‌గా ఉండేందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ డబ్బులు తీసుకొన్నాడని నిరాధారమైన ఆరోపణలు చేశారని, పచ్చ కామెర్ల మనిషికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో షౌకత్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

'ఏ నాయకుడు రాజకీయంగా ఎదిగాడు'

మీ పంచన ఏ నాయకుడు రాజకీయంగా ఎదిగాడు అని మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర సూటిగా ప్రశ్నించారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధనపాల జగన్‌పై మీ కపట ప్రేమను మానుకోవాలని రఘురామిరెడ్డికి హితవు పలికారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో తీసుకొని పోయేందుకు కృషి చేస్తున్నారని, వీలేతే సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాశం మారుతి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా వైసీపీ

● వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి

పోరుమామిళ్ల, జూలై 18(ఆంధ్రజ్యోతి): కార్యకర్తలకు అండగా నిలుస్తామని వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పోరుమామిళ్లలోని చిత్తా ఫంక్షన్ హాలులో వైసీపీ మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా రవీంద్రనాథరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ హామీలు నెరవేర్చకుండా పూటకో అబద్ధం చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. పార్టీ కోసం పని చేసేవారికి గుర్తింపు ఉం టుందన్నారు. కార్యక్రమంలో మాజీ పంచాయతీరాజ్ సలహాదారుడు నాగార్జునరెడ్డి, సర్పంచ్ చిత్తా రవిప్రకాశ్‌రెడ్డి, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, మాజీ జడ్పీటీసీ దేశాయి శారదమ్మ, మాజీ ఎంపీపీ ఈశ్వర మ్మ, మాజీ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.